ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 03-03-2026 పేజీలు : 16

# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్

## కథనానికి వెంటనే స్పందించిన జిల్లా అధికారులు

విజన్ ఆంధ్ర 27 Feb 2026 - Page 14



మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, మార్చి 02 ( విజన్ ఆంధ్ర ) : "అధికారులు మారిన – వారి పేర్లు, నెంబర్లు మారేదెప్పుడో..??" "ఇప్పటికీ సమాచార హక్కు చట్టం బోర్డు లేకపోవడం శోచనీయం..??" అనే వార్త కథనం "విజన్ ఆంధ్ర" దినపత్రికలో ప్రచురణ కావడంతో కథనానికి వెంటనే స్పందించిన జగిత్యాల జిల్లా పశు వైద్య ఓ పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు మెట్ పల్లి పట్టణంలోని పశుసంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్యశాల కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారుల పేర్లు, నెంబర్లతో పాటు "సమాచార హక్కు చట్టం" బోర్డులో సంబంధిత అధికారుల పేర్లు, నెంబర్లు, హోదాల వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లేక్సీ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా ఆ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు సంబంధిత అధికారులను సంప్రదించేలా పేర్లు, నెంబర్లు ఏర్పాటు చేసే విధంగా కృషి చేసిన "విజన్ ఆంధ్ర" దినపత్రికకు మరియు సంబంధిత అధికారులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముంబాయిలో తెలుగు ప్రముఖులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశం తెలుగువారి

# సమస్యలపై చర్చ

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : మహారాష్ట్ర పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముంబాయికి విచ్చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున ఉదయం ముంబాయి నగరంలోని జుహూ ప్రాంతంలో ఉన్న జె డబ్ల్యూ మారియెట్ హోటల్ ముంబాయి జుహూలో తెలుగు ప్రముఖులతో మర్యాదపూర్వక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహారాష్ట్రలో నివసిస్తున్న తెలుగువారి సమస్యలు, ముంబాయిలో తెలంగాణ భవన్ ఏర్పాటు అవసరం, తెలుగు పీఠం కార్యకలాపాలు, కార్మికుల సమస్యలు, మహారాష్ట్రలో కుల ధ్రువీకరణ పత్రాల జారీ అంశం, అలాగే ప్రస్తుత సామాజిక–రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ మరియు తెలుగు పీఠం మంజూరు చేయాల్సిన అవసరాన్ని ప్రముఖులు ప్రస్తావించారు. ఈ సమావేశానికి సమన్వయకర్తగా ముంబాయి బోరివలి వెస్ట్ ప్రాంతంలోని బోరివలి వెస్ట్లో ఉన్న బాలాజీ మందిర్ ట్రస్ట్ చైర్మన్ గురూజీ మండాల గురునాథ్ వ్యవహరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన వారిలో నాగెల్ల దేవానంద్ (బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు), ప్రముఖ కవి–రచయిత సంగెవేణి రవీంద్ర,



ఆంధ్ర మహాసభ ట్రస్టీ కార్యదర్శి గాలి మురళి, అలాగే వాసాల శ్రీహరి, బందారం రమేష్, కనకాచలం నాయుడు, గంజి గోవర్ధన్, శంకర్ సంటి, శంకర్ ఎర్రోళ్ళ, నారపాక లక్ష్మన్, రమేష్ చౌవాల్, బత్తుల లింగం తదితరులుపాల్గొన్నారు మహారాష్ట్రలో నివసిస్తున్న తెలుగువారి సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సమావేశంలో ప్రముఖులు కోరినట్లు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



15 పేజీలో...

## మూడేళ్ల నిరీక్షణకు

➔ గరిడేపల్లి మత్స్య శాఖ సహకార సంఘం చైర్మన్‌గా చామకూరి దశరథ్

5 పేజీలో...

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం


➔ సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

➔ తొగుట సీఐ లతీఫ్

7 పేజీలో...

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నాట్యం ప్రతీక

➔ కళా రంగ అభివృద్ధికి భారత యువత ప్రోత్సాహకరం అందించాలి ➔ నాట్య భంగిమల పట్ల విద్యార్థులకు అవగాహన ➔ కల్పించిన మోహిని అట్టం జాతీయ కళాకారిణి,డాక్టర్ కళామండలం రచితా రవి



11 పేజీలో...

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి



-మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, విద్యా సంస్థలను తనిఖీలు నిర్వహించాలి

-హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

5 పేజీలో...



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ మార్చి 2 (విజన్ ఆంధ్ర.) మండల పరిధిలోని కొత్ర గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో 15.00 లక్షల రూపాయల వ్యయంతో సోమవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ శారదాచెన్నయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నమ్మ ,వార్డు మెంబర్లు సత్యం.,మల్లేష్.,సాయి ,సీనియర్ నాయకులు జెనిగల మల్లయ్య, రాజు,ఉడుత వెంకటయ్య ,మధు, అల్లాజీ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సహకార విద్యుత్ సరఫరా సంఘం..

### బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేసిన సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి...

కోనరావుపేట మార్చి 2 (విజన్ ఆంధ్ర):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గత ఆరు నెలల క్రితం అనుముల మహేందర్ అనే వ్యక్తి పొలంలోని ఓడ్లపై ఉన్న గడ్డిని మిషన్ సహాయంతో కోస్తున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ తీగలను గ్రహించలేదు. దీనితో గడ్డి కోసే మిషన్ విద్యుత్ తీగలకు తగలడంతో అనుముల మహేందర్ అనే వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మరణించాడు. అట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా సెస్ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి సోమవారం సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మృతుని భార్య మమతకు అందించారు. అనుకోని కారణాలతో విద్యుత్ ఘాతానికి గురైన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి స్వప్న ఉపసర్పంచ్ మానుక సత్యం నాయకులు తిరుపతి, మానుక రాజు, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్యాల మనోజ్ కుమార్, వాళ్యా నాయక్, పారేళ్ల రాజు, డప్పుల శ్రీకాంత్, కడారి శ్రీనివాస్, సెస్ ఏ.ఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ మెన్ రాములు అసిస్టెంట్ హెల్పర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 286 కుత్బుల్లాపూర్ డివిజన్ (132 జీడిమెట్ల డివిజన్)లో శ్రీ రాఘవేంద్ర కాలనీలో ఉన్న ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పూలతో అలంకరించబడగా, ప్రత్యేక హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి విచ్చేసి అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, నైతిక విలువలు బలపడాలంటే ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించగా, మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నారాయణ, కృష్ణా రెడ్డి, రాములు గౌడ్, సతీష్, ఎం.కోటేశ్వరరావు, సోలార్ శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి,



మహీందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ గౌడ్, బాలరాజు, రవీందర్ రెడ్డి, అరుణ్, మల్లేష్ గౌడ్, ఉపేంద్ర, నర్సింహా రెడ్డి, సతీష్ చక్రవర్తి, బాపన్న, రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కృష్ణా రావు, సాయి బాబా, నార్లకంటి ప్రతాప్, కూన శ్రావణ్ గౌడ్, బాసుపల్లి సందీప్ గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు. వేడుకలు భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# కుత్బుల్లాపూర్‌లో జీఓ 58, 59 అమలు తక్షణమే ప్రారంభించాలి

### మేడ్చల్ కలెక్టర్ ప్రజావాణిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ వినతి

కుత్బుల్లాపూర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీఓ 58 ద్వారా పట్టాల మంజూరు, జీఓ 59 ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వేలాదిమంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు జీఓ 58, 59 కింద పట్టాలు, రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఫీజులు చెల్లించారని తెలిపారు. అయితే దరఖాస్తులను దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంచడం వల్ల అర్హులైన పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చెల్లించిన డబ్బులకు సరైన న్యాయం చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఇప్పటికే దరఖాస్తుల పరిశీలన పూర్తయిన వారికి వెంటనే పట్టాలు అందజేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కలెక్టర్‌ను కోరారు. పేదల ఇళ్లకు చట్టబద్ధ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. జీఓ 58, 59 అమలులో జాప్యం వల్ల బ్యాంకు రుణాలు పొందలేక, ఆస్తులపై హక్కులు సాధించలేక అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు.



సమస్య పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే బీజేపీ తరపున ఆందోళనలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి నాయక్, కార్తికేయ, హర్ష నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల మండలంలో రైతులోకంలో మిన్నంటిన సంబరాలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం

మల్యాల, మార్చి 02 ( విజన్ ఆంధ్ర ) : మల్యాల మండల పరిధిలోని రాంపూర్ పంప్ హౌస్ నుండి సాగునీటిని ముందస్తుగా విడుదల చేయడంతో సోమవారం మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మరియు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ నేతృత్వంలో రాంపూర్ పంప్ హౌస్ వద్ద భారీ వేడుకను నిర్వహించారు. తొలుత గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ మరియు పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రైతు పక్షపాతిగా నిలుస్తూ సాగునీటిని విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముందస్తు నీటి విడుదల ద్వారా పంట పొలాలకు భరోసా లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యాల రామలింగారెడ్డి, మ్యాక లక్ష్మణ్, పోతని రవి పాల్గొన్నారు. ముత్యంపేట, సర్వపూర్, గుడిపేట, మానాల, ఓబులాపూర్, లంబాడిపల్లి, రాజరాం గ్రామాల సర్పంచులు దారం ఆదిరెడ్డి, జంగిల్ హనుమంతు, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి, పాపారావు, గ్యాదాం కుమార్, మరాఠి సత్తయ్య, గుర్రం విజయ్‌లు హాజరయ్యారు. అలాగే ఉపసర్పంచులు కందరి ముత్యంరెడ్డి, కాటుకం వినయ్, పొన్నం మల్లేశం గౌడ్, బక్కిశెట్టి శ్రీనివాస్; మాజీ సర్పంచులు బండి రవి గౌడ్, గుగ్గిళ్ల తిరుపతి, పుప్పాల మొండయ్య, కోరే గంగయ్య; మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనకట్ల జలందర్, యాళ్ల స్వామిరెడ్డి, ముప్పారం స్వామి; నాయకులు గుర్రం శ్రీకాంత్, నక్క అనిల్, నల్ల తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి, కిషన్ రెడ్డి, చెట్టుపెల్లి నరేష్, మహిపాల్ రావు, భూమన్న శ్యామ్, శరత ఎండి అజార్, రాజ్ మహమ్మద్ ఇమామ్, మర్రి లక్ష్మణ్, ముదం శ్రీనివాస్, జగదీష్, రాజశ్వర్ రెడ్డి, లచ్చన్న, రంగు తిరుపతి గౌడ్, శంకర్ గౌడ్, తుంగపల్లి మోహన్, ఇతసెట్టు అంజయ్య, తాళ్ల హరినాథ్, వీరమళ్ల గౌడ్, బండి నారాయణ, గుర్రం సాయి, పంజాల రోహిత్, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్ మరియు పరిసర ప్రాంతాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిర్వాసితులపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

## -ఎర్రవల్లిలో 91వ రోజుకు చేరిన దీక్షలు



చారకొండ,మార్చి03(విజన్ ఆంధ్ర )డిండి-నార్లాపూర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చారకొండ మండలంలోని గోకారం వద్ద చేపట్టనున్న రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించాలని,ఎర్రవల్లి,ఎర్రవల్లితండా ముంపుకు గురి కాకుండా చూడాలని దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం నిర్వాసితులపై నిర్లక్ష్యం తగదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎర్రవల్లిలో పంచాయతీ ఎన్నికలు సైతం బహిష్కరించి చేపట్టిన నిర్వాసితుల దీక్షలు సోమవారం 91వ రోజుకు చేరాయి.ప్రభుత్వం జారీ చేసిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నోటిఫికేషన్ రద్దు చేసి,మా గ్రామాలు ముంపుకు గురి కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రంలో వివిధ రకాల భూ నిర్వాసితులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు,కార్యక్రమంలో నిర్వాసితులు,మహిళలు పాల్గొన్నారు.

# కొమురం భీం కాలనీలో మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ

## తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య నాయకుల పిలుపు



?నిర్మల్:మార్చ్ 02:విజన్ ఆంధ్ర.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకుని మార్చి 8, 2026న మావల మండలం కొమురం భీం కాలనీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర, జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్‌లో ఆదివాసి సంఘం నాయకులతో కలిసి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ, మహిళలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ, సమానత్వం మరియు స్వయం పరిపాలన హక్కులు కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అయితే నేటికీ మహిళలపై అణచివేత, వరకట్న హత్యలు, భ్రూణ హత్యలు మరియు గృహహింస వంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తడానికి మరియు మహిళా సాధికారతను చాటిచెప్పడానికి ఏర్పాటు చేసిన ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధిజీవులు, కార్మిక కర్షక వర్గాలు మరియు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తుడసం గోవర్ధన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సురపు సాయన్న, జిల్లా నాయకులు మంద మల్లేష్, లింగన్న, పోతురాజు శ్రీనివాస్, భీమేష్, రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో ఆదివాసి మహిళలు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన.. గిరిపురం గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు..



మరిపెడ, విజన్ ఆంధ్ర :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామం లోని అంగన్వాడి -2 కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు, సూపర్వైజర్ రాణి, కార్యదర్శి లావణ్య లు కలిసి తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం,హాజరు నమోదు,పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు విద్యా కార్యక్రమాలు వంటి అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు అందుతుందనే అంశాన్ని పరిశీలించారు. మరింత మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు.పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధి విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పట్ల రాధ,సిబ్బంది ఉమా,మాజీ ఉపసర్పంచ్ సుమలత,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణకు ప్రజావాణిలో గళమెత్తిన స్థానికులు

## ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాల ఆరోపణలు - - హైకోర్టు ఉత్తర్వుల అమలుపై ప్రశ్నలు, పునఃసర్వేకు డిమాండ్



బాచుపల్లి, మార్చి 2 (విజన్ ఆంధ్ర): బాచుపల్లి పరిధిలోని కోమటికుంట సరస్సు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ ప్రాంతాల్లో మళ్లీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ మాజీ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ నేతృత్వంలోని బృందం మెద్చల్-- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో అధికారిక ఫిర్యాదు సమర్పించింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఎం/ఎస్ వాసవి కన్స్ట్రక్షన్ సంస్థకు చెందిన బ్లాకులు 8, 9 నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిమితుల్లోనే కొనసాగుతున్నాయని సంయుక్త పరిశీలనల్లో వెల్లడైనట్లు ఆరోపించారు. సంబంధిత శాఖల ప్రాథమిక నివేదికల్లో సరస్సు పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించబడిన అంశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు 08-07-2025న జారీ చేసిన ఉత్తర్వులు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం కొనసాగితే సరస్సు భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పునఃసర్వే నిర్వహించి సరస్సు అసలు సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలపై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సరస్సులు నగరాల ఊపిరితిత్తులుగా పనిచేస్తాయని, వర్షపు నీటి నిల్వ, భూగర్భజలాల పునరుత్పత్తి, పర్యావరణ సమతుల్యతకు అవి కీలకమని గుర్తుచేశారు. ప్రజాహితం దృష్ట్యా కోమటికుంట సరస్సు పరిరక్షణ అత్యవసరమని, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి హైకోర్టు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో ఆకుల సతీష్ బృందంతో పాటు నిజాంపేట్ సర్కిల్‌కు చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# పందులను ఎత్తుకెళ్లిన దొంగలు

సంగెం మార్చి 2 విజన్ ఆంధ్ర : తాళం వేసిన ఇల్లు టార్గెట్ గా చేసుకుని గుల్ల చేసే దొంగలను చూశాం.. ద్విచక్ర వాహనాన్ని బయట పెడితే ఎత్తుకెళ్లే దొంగలను చూశాం.. అవకాశం వస్తే దేన్నీ వదలకుండా బంగారం, డబ్బు, వస్తువులు అందిన కాడికి దోచుకెళ్లే దొంగలను ఇప్పటివరకు మనం చూశాం .. అయితే మండల కేంద్రానికి చెందిన రాయపురం కొమురయ్య 55 తండ్రి మల్లయ్య వృత్తి ఎరుకల పందులను మేపుతుంటాడు. గత 15 సంవత్సరాల నుండి పందులను పెంచి జీవనం సాగిస్తున్నాడు. అతనికి 30 పందులు ఉండగా గత నెల 28 ఫిబ్రవరి న సాయంత్రం పందులను మేపి ఇంటి దగ్గర ఉన్న పందుల షెడ్డులో పందులను తోలి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళగా అతని అన్న కొడుకు రాయపురం అనిల్ తండ్రి మల్లయ్య చుట్టానికి ఇంటికి రాగా రాత్రి సమయంలో ఇంట్లోనే పడుకున్నారు. ఎప్పట్లాగే పందుల దొడ్డికి వెళ్లిన కొమురయ్య ఆదివారం ఉదయం 5 గంటలకు పందులకు మేతవేద్దామని పందుల షెడ్డు దగ్గరికి వెళ్లి చూడగా షెడ్డుకు ఉన్న గేటు తాళం బ్లేడుతో కోసి ఉండగా షెడ్డులోకి వెళ్లి చూడగా షెడ్డులో ఉన్న 25 పందులు కనిపించలేదు. దాంతో షాక్ అయినా కొమురయ్య చుట్టూ పక్కన వారిని పిలిచి విషయం తెలిపాడు. చుట్టూ ప్రక్కల ఎక్కడ వెతికిన పందుల ఆచూకీ కనిపించలేదు. తను పెంచుకుంటున్న 25 పందులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని వాటి విలువ సుమారు లక్ష ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# కొంపల్లి సర్కిల్ ప్రజావాణిలో 7 వినతుల స్వీకరణ

## -శ్మశాన రుసుములు, సీసీ రోడ్లు, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు

## - త్వరితగతిన పరిష్కారం కోసం శాఖలకు డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు



కొంపల్లి, మార్చి 2 (విజన్ ఆంధ్ర): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిఎంసీ కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 7 వినతిపత్రాలు స్వీకరించబడినాయి. డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల సమస్యలను స్వయంగా విని సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్మశాన వాటికలో దహన సంస్కారాలకు అధిక రుసుములు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదు, సీసీ రోడ్డు నిర్మాణం అవసరంపై వినతి, భాగ్యలక్ష్మి కాలనీలోని ఆరు పార్కుల్లో వీధి దీపాల ఏర్పాటు అంశాలు ప్రాధాన్యంగా నిలిచాయి. అదేవిధంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాణిజ్య షెడ్లపై చర్యలు తీసుకోవాలని, సాయిబాబా నగర్ సూరారం కాలనీలో శానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని, డ్రైనేజ్ నీరు ఫాక్స్ సాగర్ ఎంక్లేవ్ వైపు ప్రవహిస్తున్నదన్న ఫిర్యాదును పరిష్కరించాలని స్థానికులు కోరారు. సుభాష్ నగర్ కాలనీలో సర్వే నం. 239/4లో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ఇంటి నంబర్ రద్దు చేయాలన్న వినతి కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్వీకరించిన వినతులను సంబంధిత విభాగాల అధికారులకు పంపిస్తూ, నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా పరిగణించి పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికార యంత్రాంగం హామీ ఇచ్చింది. ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందనే నమ్మకం వ్యక్తం చేస్తూ స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

### ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆదరణ



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 2 మార్చి 2026: కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన లొట్టి నారయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు మరియు గ్రామ సర్పంచ్ ఐనేని లక్ష్మమ్మ ద్వారా తెలిసిన వెంటనే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్పందించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, ట్రస్ట్ తరఫున తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అలాగే గ్రామ సర్పంచ్ ఐనేని లక్ష్మమ్మ కూడా తన వంతు సహకారం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి, రాజేందర్, బండి లక్ష్మయ్య, నాగేంద్రం, భాషమోని గోపాల్, మోని జానీ, సాయి వెంకటయ్య, చిన్నయ్య, పోతనపల్లి పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### 18వ వార్డులో శుభ్రత చర్యలకు శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ నాజియా మక్బూల్



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) : 2 మార్చి 2026 : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మకబ్బూల్ తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే వార్డు అభివృద్ధికి కృషి ప్రారంభించానని చెప్పారు. 18వ వార్డులో శిథిలావస్థలో ఉన్న ఇళ్ల మధ్య విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం చురుకుగా చర్యలు తీసుకుంటున్న కౌన్సిలర్ నాజియా మక్బూల్‌కు సందర్భంగా స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు షన్ను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు...

### కేక్ కటింగ్ రోగులకు పండ్ల పంపిణీ చేసిన యువజన సంఘం నాయకులు...



విజన్ ఆంధ్ర :శంకరపట్నం: తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు శంకరపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయి, రోగులకు పండ్ల పంపిణీ చేసినట్లు అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ మండల అధ్యక్షుడు గొట్టే మధు, మాజీ మండలాధ్యక్షుడు మహమ్మద్ ఇస్సాముద్దీన్, నాయకులు మహమ్మద్ షారుక్, గండికోట రవి పాంద్రాల మహేష్ ,కనుక మహేష్, కృష్ణ కాంత్, ప్రవీణ్యా,కూబ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం డివిజన్ సమస్యలపై కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్లు

### అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలపై వినతి -- ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని మాజీ ఎమ్మెల్యే హామీ



కుత్బుల్లాపూర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని సూరారం డివిజన్‌లో గల కృష్ణానగర్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు కృష్ణానగర్, భవాని నగర్ కాలనీల్లో అంతర్గత రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు అసోసియేషన్ సభ్యులు వివరించారు. వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉ ండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కాలనీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పునరుద్ధరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురు స్థానికులు వివిధ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బషీరుద్దీన్, గణేష్ రెడ్డి, నాగరాజు చారి, కలీం తదితరులు బఊ పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ని కలిసిన టిడబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ,జోగులాంబ టీవీ సీఈఓ,బి.గిరి బాబు



గద్వాల మార్చి 2 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులతో కలిసి, డి.పి.ఆర్.ఓ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ భాషా షేక్ ని టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు,జోగులాంబ టీవీ సీఈఓ,బి.గిరి బాబు మర్యాదపూర్వకంగా కలిసి,పూలబొక్కే ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్,కె.బి.తిమ్మప్ప, శ్రీనివాసులు,బిసన్న,సిరిగిరి కృష్ణ,రిపోర్టర్ పరమేష్, ధరూర్ నరసింహ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ రిపోర్టులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజావాణి: సమస్యల పరిష్కారానికి ప్రజల విజ్ఞప్తులు

జీడిమెట్ల , గాజులరామారం సర్కిళ్లలో 14 దరఖాస్తులు స్వీకరణ -- టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ, ఎలక్ట్రికల్ అంశాలపై వినతులు

కుత్బుల్లాపూర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో (జీహెచ్ఎంసి) నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల , గాజులరామారం సర్కిళ్లలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు వివిధ విభాగాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

**జీడిమెట్ల సర్కిల్–55లో 6 దరఖాస్తులు**

జీడిమెట్ల సర్కిల్–55లో మొత్తం 6 వినతిపత్రాలు అందాయి. వాటిలో టౌన్ ప్లానింగ్, యూబీడీ, విభాగాలకు ఒక్కొక్కటి రాగా శానిటేషన్, రెవెన్యూ విభాగాలకు రెండేసి చొప్పున దరఖాస్తులు నమోదయ్యాయి. అక్రమ నిర్మాణాలు, డ్రైనేజీ సమస్యలు, ఆస్తి పన్ను, భూమి రికార్డులకు సంబంధించిన అంశాలు ప్రధానంగా వినిపించాయి.



**గాజులరామారం సర్కిల్‌లో 8 వినతులు**

గాజులరామారం సర్కిల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 8 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి 3, ఎలక్ట్రికల్ విభాగానికి 2, శానిటేషన్‌కు 3 వినతులు వచ్చాయి. వీధి దీపాల మరమ్మతులు, రోడ్ల పక్కన చెత్త నిల్వ, అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

**అధికారుల స్పందన**

సమస్యలను పరిశీలించిన అధికారులు ప్రతి వినతిని సంబంధిత విభాగాలకు పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా ప్రజావాణి కార్యక్రమం ఉ పయోగకరంగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని అధికారులు సూచించారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు..



కుకునూరుపల్లి, మార్చి 02,విజన్ ఆంధ్ర :లి సోమవారం కొండపాక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పరీక్ష, క్విజ్ పోటీలు, శాస్త్ర వేత్తల గురించి పరిచయం, సైన్స్ లో పలు రంగాల్లో సాధించిన విజయాలు అంశాలపై వ్యాస రచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు సముద్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో కూడుకున్న మెటీరియల్ తో తయారు చేసిన సైన్స్ ప్రయోగాల మేళా అద్భుతంగా నిర్వహించబడింది. విద్యార్థులు ఉపాధ్యాయుల శిక్షణతో తయారు చేసిన ప్రయోగాలను చక్కగా వివరించారు. పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికీ బహుమతులు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, శ్రీలత, అశోక్, సీనియర్ విద్యావేత్త కర్కా మహేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి



మందమర్రి,మార్చి 02(విజన్ ఆంధ్ర) ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతిని సోమవారం మందమర్రి జిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ,యూనియన్ నాయకులు,సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడని,ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, సీఎంఓ ఏఐ జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ,ఎఐటీయూసి జిఎం, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ రమణ పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధిని కాపాడండి ప్రజావాణిలో అధికారులకు విన్నపం

మల్యాల. మార్చి 02( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల కేంద్రంలోని మత్తడి చెరువుకు నీటి సౌకర్యం కల్పించి, మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలని కోరుతూ బీసీ , ఎస్సీ , ఎస్టి - జేఏసీ మరియు మల్యాల మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు సోమవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.

ఈ సందర్భంగా జేఏసీ మరియు మత్స్య సంఘం నాయకులు మాట్లాడుతూ

అసంపూర్తిగా తూము నిర్మాణం పదేళ్ల క్రితమే ముత్యంపేట వరద కెనాల్ వద్ద తూము నిర్మించినప్పటికీ, చెరువులోకి పైపులైన్ వేయకపోవడం వల్ల నీటి సరఫరా నిలిచిపోయింది కేవలం వర్షపు నీటిపైనే ఆధారపడటంతో వేసవి కాలంలో చెరువు ఎడారిలా మారుతోంది. దీనివల్ల చెరువును నమ్ముకున్న 200 మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి.

చెరువు ఎండిపోవడాన్ని ఆసరాగా చేసుకుని, చెరువు శిఖం (ఎఫ్టిఎల్ ) భూముల్లో కొందరు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని, దీనిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి వరద కాలువ నుండి చెరువు వరకు పైపులైన్ పనులు పూర్తి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో దీజ రాజ జిల్లా అధ్యక్షుడు మనాల కిషన్, జిల్లా ఇంచార్జి దువ్వాక శివ మహారాజ్, జేఏసీ కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్, మత్స్య సంఘం అధ్యక్షుడు కొండూరీ భూమయ్యతో పాటు రమేష్, రవి, నర్సయ్య, మహేష్, మల్లేష్, ప్రశాంత్, నవీన్, రవి, గంగాధర్, లక్మిరాజం, శ్రీనివాస్, రాజేందర్, కిషన్, రాజేష్, రాజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు, పింఛన్లు కల్పించాలి జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ ప్రజానాట్యమండలి వినతి



బెల్లంపల్లి మార్చి 02 విజన్ ఆంధ్ర : మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర విశిష్టమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో గ్రామాలు, పట్టణాల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన కళాకారులు ప్రస్తుతం నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో కళాకారుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు ఇచ్చే విధంగా కళాకారులకు కూడా నిర్దిష్ట శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వృద్ధులైన కళాకారులకు గౌరవ పింఛన్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే డీపీఆర్ఓ ద్వారా జిల్లావ్యాప్తంగా వృత్తి కళాకారులకు కళా ప్రదర్శనల అవకాశాలు కల్పించాలని, సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి పౌల్, గంగారామ్, బియ్యాల ఉపేందర్, బబ్బూర్ రాజేందర్, చొప్పదండి కిషన్, మిట్టపల్లి మల్లేష్, బొంకురి రామచందర్, రవి, పుష్ప, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల నిరీక్షణకు తెర

**-గరిడేపల్లి మత్స్య శాఖ సహకార సంఘం చైర్మన్‌గా చామకూరి దశరథ్**

గరిడేపల్లి, మార్చి 3 విజన్ ఆంధ్ర :గరిడేపల్లి మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ ఎన్నిక ఎట్టకేలకు ముగిసింది. గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రక్రియ సోమవారం కొలిక్కి వచ్చింది. సంఘం చైర్మన్‌గా చామకూరి దశరథ్‌ను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఏకగ్రీవ ఎన్నిక.. నియామక పత్రాల అందజేత**

మండల కేంద్రంలోని మత్స్య సహకార సంఘానికి మూడు సంవత్సరాల క్రితమే ఎన్నికలు జరిగినప్పటికీ, రాజకీయ విభేదాల కారణంగా చైర్మన్, వైస్ చైర్మన్ మరియు ప్రధాన కార్యదర్శి ఎన్నిక వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా డైరెక్టర్లందరూ ఏకతాటిపైకి రావడంతో ఎన్నిక సజావుగా సాగింది. సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి ( డి ఎఫ్ ఓ) బానోతు నాగులు సమక్షంలో ఈ ఎన్నికను అధికారికంగా ధృవీకరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆయన నియామక పత్రాలను, సంఘం బైలా ప్రతిని అందజేశారు.

నూతన కార్యవర్గం వివరాలు: - చైర్మన్: చామకూరి దశరథ్

- వైస్ చైర్మన్: ప్రధాని వెంకన్న - ప్రధాన కార్యదర్శి: కీసర పుల్లయ్య

ఈ సందర్భంగా అధికారులు మరియు డైరెక్టర్లు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ప్రధాని సైదులు, డైరెక్టర్లు జిట్టబోయిన సంతు, ప్రధాని అమరయ్య, మేడారపు సైదులు, ప్రధాని వీరస్వామి మరియు మత్స్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

మహబూబాబాద్ ప్రతినిధి,మార్చి 2,(విజన్ ఆంధ్ర):ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థలు, రెవెన్యూ) అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, తో కలిసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలకు సిఫారసు చేసి సమస్య పరిష్కారం చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలలో మండల ప్రత్యేక అధికారులు ప్రతి 15, రోజులు లేదా మాసంలో మూడు దఫాలుగా వారికి కేటాయించిన హాస్టల్లో తనిఖీ చేసి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అందుతున్న మౌలిక వసతులు విద్యా బోధనల గురించి వివరాలు అడిగి తెలుసుకొని తనకు నివేదిక సమర్పించాలని సూచించారు,

ప్రతి విద్యా సంస్థలలో పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై ఎలాంటి జాప్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని, షెడ్యూలు ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని తెలిపారు, పదవ తరగతి పరీక్షలు వస్తున్న నేపథ్యంలో టైం టేబుల్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,

మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తనిఖీ చేస్తూ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశల్లో ప్రత్యేక చొరవ తీసుకొని లబ్ధిదారులకు తక్షణ సేవలను అందించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ క్రింది విధంగా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు.గార్ల మండలం బాలాజీ తండ పంచాయతీ కి చెందిన భూక్య శాంతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని సాంకేతిక కారణాలతో బిల్లు మంజూరు కావట్లేదని తన సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

మరిపెడ మండలానికి చెందిన గోలి మృత్యంజయ తన ఇంటికి సమబందించి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా ఎక్కువగా వచ్చిందని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు.

మహబూబాబాద్ మండలం డి.ఎస్.ఆర్ జండాల తండ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామ పరిధిలో 5 తండాలు ఉన్నాయని అట్టి తండాలకు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని కోరారు. మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన పి.సునీత ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ నిర్మాణం బిల్లు మంజూరు చేయవలసిందిగా కోరి ఉన్నారు.బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన వెంకటాద్రి తాను దీర్ఘకాలిక వ్యాది పక్షవాతం తో భాదపడుతున్నానని బతుకుదెరువుకు ఆధారం ఏమి లేదని వికలాంగుల పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని అన్నారు,బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా మార్చుటకు సిఫారసు చేయాలని,నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు దరఖాస్తు చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 107 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి క్రిష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, ఎక్సైజ్ ఎస్పి కిరణ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి మరియన్న, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేసిన పూర్వ విద్యార్థులు

### వాటర్ ప్యూరిఫైర్ ప్రారంభించిన ఎస్సై దామోదర్



మర్కుక్, మార్చ్ 2 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు 1995 లో 5 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహం తీర్చేందుకు 1995 పూర్వ విద్యార్థులు పి.ఆంజనేయులు, కె.జగన్, ఈ. బాల్ నర్సయ్య, ఎస్.వెంకటేష్, కె.లాలయ్య, కె.కృష్ణ, బి.బ్రహ్మాచారి తమ సొంత డబ్బులతో వాటర్ ప్యూరిఫైర్ ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్కుక్ మండల ఎస్సై దామోదర్, పూర్వ ఉపాధ్యాయులు రాజిరెడ్డి, చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి హాజరయ్యి వాటర్ ప్యూరిఫైర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, వెంకట్, రాజయ్య, కృష్ణ, గౌతమి, వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు, శ్యామ్ సుందర్, కనకయ్య, శేఖర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్ర భవనానికి స్థలం కేటాయించాలి: కలెక్టర్‌కు వినతి

మహాదేవపూర్ మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మంజూరైన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి తక్షణమే స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచి ఏల్పుల సరిత జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి స్వంత భవనం లేకపోవడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణానికి మంజూరు చేసినప్పటికీ స్థలం కేటాయింపు లేక పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## కుడుకలు ఇస్తేనే గ్రామంలో కలిసినట్టు



గాదిగూడ, మార్చి 02(విజన్ ఆంధ్ర): ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం ప్రకారం హోలీకి సిద్దాం అవుతున్న గాదిగూడ మండలంలోని పిప్రి గ్రామ ఆదివాసీలు గ్రామ పటేల్, దేవారికి గ్రామస్తులంతా కుడుకలు ఇస్తారు.ఇలా కుడుకలు ఇచ్చిన వారే గ్రామస్తులుగా పరిగణించబడుతారు.గ్రామంలో ఉండి కూడా కుడుకలు ఇవ్వని వారికి గ్రామంతో సంబంధం లేదని గుర్తిస్తారు.ఈ కార్యమంతా కాముని దహనం జరుగుతుంది.సోమవారం సాయంత్రం జిల్లాలోని ఆదివాసీ గ్రామాల్లో ఈ ఆచారం కొనసాగుతుంది. కుడుకలతో పాటు చక్కెర బిళ్లలు గ్రామ పటేల్, దేవారికి అందజేస్తారు.అనంతరం వాటిని లెక్కిస్తారు.వాటి ప్రకారం గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి.వాటికి సమానంగా కుడుకలు,పేర్లు వచ్చాయో లేదో పరిశీలిస్తామని గ్రామ పటేల్ సిడం ఉస్సేన్ అన్నారు.దేవారి సిడం హనుమంత్ రావ్, సిడం చందు, సిడం రాము,సిడం డిగంబర్ మాజీ ఎంపీటీసీ సిడం నాగోరావ్,కొడప లచ్చు,మారుస్కోలా రాము సోయం, లక్ష్మన్, వేలాది ధర్ము, కొడప లింగు, బాధిరావ్,రాంశావ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా వీరారెడ్డి

### సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న మాజీ సర్పంచులు...

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్ల సమావేశం సోమవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించారు . ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల జిల్లా లోని మండలాల మాజీ సర్పంచులు హాజరై సమావేశంలో ఏకగ్రీవంగా లింగాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ అంతం వీరారెడ్డిని ఎన్నుకున్నారు . సమావేశంలో మాజీ సర్పంచుల స్థితిగతులపై చేసిన అభివృద్ధి అంశాలపై 5 గంటలపాటు చర్చించారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, లింగంపూర్ మాజీ సర్పంచ్ అంతం వీరారెడ్డిని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా శ్యాం ప్రసాద్ వరంగల్ జిల్లా, శాంతయ్య మహబూబ్నగర్, రామేశ్వరరావు, రవీందర్ ,ఆఫీస్ జనరల్ సెక్రటరీగా మీ అమ్మ చేసుకున్నాను, అదేవిధంగా కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచ్ అధ్యక్షునిగా చింతలపల్లె గ్రామం మాజీ సర్పంచ్ పల్లెపాపిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్తగట్టు గ్రామ మాజీ సర్పంచ్ మొకిరాల కిషన్ రావు, ఈ సందర్భంగా భారతీయ సురక్ష సమితి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు సర్వహక్కులు కలిగి ఉండే విధంగా కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హక్కుల సాధనకై పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు. మాజీ సర్పంచుల హక్కులపై పోరాటాలు నిర్వహిస్తామని, రాజకీయాలకు అతీతంగా పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. రాజకీయపరమైన వ్యత్యాసాలు ఉన్న మార్గం ఒకటేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ జిల్లాల కు చెందిన మాజీ సర్పంచులు, అధిక సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. శంకరపట్నం మండలంలోని మాజీ సర్పంచులు దండు సాయిలు, వనపర్తి మల్లయ్య, రెడ్డి మహేందర్ రెడ్డి, కాటం శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మనసును హాయి గొలిపి ప్రకృతి వనం

పెన్ పహాడ్, మార్చి 2( విజన్ ఆంధ్ర ) : ఆ గ్రామంలో పల్లె ప్రకృతి వనం ప్రతి ఒక్కరి మనసుని ఆకట్టుకుంటుంది. ఆ గ్రామ ప్రజలకే కాకుండా అటుగా వెళ్లే బాటసారులకు సైతం ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ గ్రామపంచాయతీ లో ఉన్న పల్లె ప్రకృతి వనం నిజంగా ఒక అద్భుతం. వీటిని సంరక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శిని మెచ్చుకోవాల్సిందే. వేసవికాలం గాని మరి వేరే ఏ కాలమైనా గాని మనసులోని ఆందోళన అంతా పోయి మనసును ప్రశాంతంగా మార్చుకోవాలంటే ఈ ప్రకృతి వడి లో సేద తీరాల్సిందే. ఈ ప్రకృతి వనం ధూపహాడ్ నుండి చెట్ల ముకుందాపురం పోయే ప్రధాన రహదారిపై న్యూ బంజారా హిల్స్ గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనం అటుగా పోయే బాటసారుల మనసును సైతం ఆకట్టుకుంటుంది. పట్టణాలలో ఉండే ప్రకృతి వనాలకు దీటుగా ఈ ప్రకృతి వనం ఉన్నది. అయితే కూర్చోవడానికి కొంచెం సేపు సేద తీరడానికి బెంచీలు ఏర్పాటు చేసి, పిల్లలు ఆడుకోవడానికి జారుడుబండ లాంటివి ఉంటే ఈ ప్రకృతి వనం గ్రామ పంచాయతీ ప్రజలకు, బాటసారులకు ఎంతో మేలుని చేస్తుంది. ఈ పల్లె ప్రకృతి వనంలో పెద్ద పెద్ద వృక్షాలు చూడటానికి అందంగా కనిపిస్తాయి ఆ చెట్ల మొదల్లో పిచ్చి మొక్కలు లేకుండా ముళ్ళ పొదలు లేకుండా పరిశుభ్రంగా వీటిని సౌరక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శిని మెచ్చుకోవాల్సిందే. ఈ వేసవిలో వృద్ధులు సేద తీరటానికి, విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడానికి, చిన్నారులు స్వచ్ఛమైన ప్రకృతి గాలిని పీలుస్తూ స్వేచ్ఛగా ఆడుకోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని, జారుడుబండ లాంటివి క్రీడ పరికరాలు ఏర్పాటు చేస్తే పట్టణ ప్రకృతి వనం లాగానే పల్లె ప్రకృతి వనాలని కూడా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకుంటారు.

# రైతు భరోసానా... వాయిదాల భరోసానా?

## అభివృద్ధి చేయండి... ఫ్లెక్సీలు తీయడం కాదు

### తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ) : తుంగతుర్తి మండలంలో రైతులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. “రైతు భరోసా ఇస్తామన్నారా... లేక వాయిదాల భరోసానా?” అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు అభివృద్ధి పేరుతో పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పుకుంటున్నప్పటికీ, పెండింగ్‌లో ఉన్న తుంగతుర్తి--



వెంపటి రహదారి గుంతల సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. రహదారి దుస్థితితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో మంజూరైన కొత్తగూడెం--గోరెంట్ల, బండరామారం--గుండెపురి రహదారులు, అలాగే తూర్పుగూడెం నుంచి వెంపటి--బండరామారం చెరువు వరకు చేపట్టిన మట్టి పనులు ఇంకా పూర్తి కాలేదని గుర్తుచేశారు. ఈ పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.గిరిజనుల ఆత్మగౌరవ ప్రతీక అయిన సేవాలాల్ భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు స్థల కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా స్పందన లేదని, వెంటనే స్థలం కేటాయించి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. తుంగతుర్తి మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణం, సెంటర్ లైటింగ్ పనులను పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే సామేల్ గారిని ఆయన కోరారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం ఆశించి అధికారంలోకి తీసుకువచ్చినప్పుడు, మున్సిపాలిటీలో బీఆర్ఎస్ గెలుపును ఓర్వలేక ఫ్లెక్సీలు తొలగించడం సరైంది కాదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గుండాగామి రాములు గౌడ్, గోపగాని రమేష్, భాస్కర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ సభ్యులకు తెలవకుండా నిధులు డ్రా చేశారని సమావేశం బహిష్కరణ

### -సర్పంచ్ ఉప సర్పంచ్ తీరుపై పంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేసిన వార్డు సభ్యులు

గంభీరావుపేట మార్చి 2 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేటమండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలోపాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిధులను డ్రా చేశారని, మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సోమవారము రోజున పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని బహిష్కరించారు. వార్డు సభ్యుల ఆమోదం లేకుండా పంచాయతీ నిధుల నుంచి రూ.14 లక్షలు డ్రా చేయడాన్ని నిరసిస్తూ. సమావేశ బహిష్కరణ అనంతరం కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్ తీరుపై పంచాయతీ కార్యాలయం వార్డు సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల పాలన

గాడి తప్పుతుందని ఆరోపించారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కొందరు చేతివాటం ప్రదర్శించారని, . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధి కై నిధుల వివరాలు ప్రతి ఒక్కరికి తెలియ చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. బహిష్కరించిన వారిలో పలువురు వార్డు సభ్యులు ఏగదండి స్వామి, కరువారి శంకర్ రెడ్డి మల్ల రాజనర్స, ఏగదండి అర్జున్, చిలుక ప్రశాంతు, దేవసాని కృష్ణ, బండి శ్రీమతి, తో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఎస్.టి కాలనీలో యువతకు వాలీబాల్ నెట్, బాల్స్ అందజేత..!



మహాదేవపూర్ మార్చ్ 02 (విజన్ ఆంధ్ర ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం కాళేశ్వరం గ్రామంలోని ఎస్.టి కాలనీలో యువతకు ప్రోత్సాహం కల్పిస్తూ 9వ వార్డు సభ్యులు సయ్యద్ ఇమ్రాన్ వాలీబాల్ నెట్ మరియు బాల్స్‌ను అందజేశారు. యువత క్రీడల పట్ల మరింత ఆసక్తి చూపాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు.

గ్రామంలో క్రీడా సదుపాయాలు మెరుగుపర్చడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. యువకులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, క్రీడల్లో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### - సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

### - తొగుట సీఐ లతీఫ్



లికుకునూరుపల్లి, మార్చి 02,విజన్ ఆంధ్ర : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో తోడ్పాటును అందిస్తాయని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి, మంగోలు గ్రామాల్లో ఎస్సై శ్రీనివాస్ తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతు కుకునూరుపల్లి పరిధిలో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సహకరించాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నచోట నేరస్తులు నేరం చేయడానికి వెనుకడుగు వేస్తారని చెప్పారు. ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణ కల్పించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో ముఖ్యమైన కేసులు ఛేదించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాను అవసరం మీరకే ఉపయోగించుకోవాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం చాలా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. వారి ప్రవర్తనలో ఏమైనా మార్పు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, మంగోలు సర్పంచ్ కర్ణాకర్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేష్ గౌడ్, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ తేదీ ఈ నెల 10 వరకు పొడిగింపు : ప్రిన్సిపాల్ జి ప్రమీల



మర్పల్లి మార్చ్ 02 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో పూర్తి స్థాయి ప్రవేశాలతో పాటు, 7, 8, 9, 10వ తరగతులలో మిగిలి ఉన్న ఖాళీ స్థానాల భర్తీకి ఈ అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు https://tgms.telangana.gov.in వెబ్‌సైటులో అంతర్జాలం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం దరఖాస్తు ప్రతిని తీసుకొని పాఠశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని లేదా కంప్యూటర్ నిర్వహణ బాధ్యతలు చూసే గోపాల్ (సెల్ నెం: 6304927998) ను సంప్రదించవచ్చని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్ర్రాన్ని సందర్శించిన సర్పంచ్ మడావి వెంకటేష్



బెల్లంపల్లి మార్చి 02 విజన్ ఆంధ్ర నా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం లోని తాటిగూడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్నిగ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, రికార్డులు పిల్లలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.

గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించిన సర్పంచ్, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే విషయంపై అంగన్‌వాడీ టీచర్‌ను ప్రశ్నించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి హాజరవుతున్న పిల్లల సంఖ్య, వారి ఆరోగ్య పరిస్థితులపై కూడా విచారించారు.

అదేవిధంగా కేంద్రం ఆవరణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్, హాజరు పట్టికలను తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారని నిర్ధారించుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "పిల్లలే దేశ భవిష్యత్తు. వారికి చిన్నతనం నుంచే పౌష్టికాహారం, నాణ్యమైన విద్య అందేలా చూడటం మనందరి బాధ్యత. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి వెంకటేష్‌తో పాటు స్కూల్ టీచర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ బొద్దుల రూప మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధి లో పక్షపాతం.. సర్పంచ్ తీరుపై విమర్శల వెల్లువ!

బాన్సువాడ మార్చి 2 (విజన్ ఆంధ్ర). అభివృద్ధి లో పక్షపాతం చూపిస్తున్న సర్పంచ్ తీరు పై గ్రామం లో వెల్లువెత్తుతున్న విమర్శలు. గ్రామ అభివృద్ధి లో పారదర్శకత ఉండాలని నిబంధనలు చెబుతున్నా, బాన్సువాడ మండల పరిధి లో ని బోర్లం గ్రామం లో మాత్రం అందుకు విరుద్ధంగా పాలన సాగుతోంది. గ్రామం లో ఎల్లమ్మ కాలనీ లో కొత్త గా వేస్తున్న మొరం రోడ్ల విషయం లో సర్పంచ్ అనుసరిస్తున్న తీరు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. గ్రామ సర్పంచ్ పూర్తి పక్షపాతం తో వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామం లో ని కేవలం కాంగ్రెస్ నాయకులు వారి అనుచరులు ఉండే వీధుల్లో మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి రోడ్లు వేయిస్తున్నారని, ఇతర పార్టీల నాయకులు ఉన్న ప్రాంతాలను విస్మరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీనికి నిదర్శనం గా, ఒక బిఆర్ఎస్ నాయకుడు నివసిస్తున్న వీధి లో కాలనీ మొత్తం రోడ్డు వేసి, సరిగ్గా ఆయన ఇంటి వద్ద కు రాగా నే



పనులు నిలిపివేయడం గమనార్హం.

**-రాజకీయ కక్ష సాధింపేనా?**

అధికార పార్టీ అండ చూసుకుని, కాంగ్రెస్ కార్యకర్త ల ఒత్తిడి కి తలొగ్గి సర్పంచ్ ఈ వివక్ష కు పాల్పడుతున్నట్లు స్పష్టం గా కనిపిస్తోంది. "సర్పంచ్ అందరికీ ప్రతినిధిగా ఉండాలి కానీ, కేవలం ఒక పార్టీ కార్యకర్తలా వ్యవహరించడం దారుణం" అని గ్రామస్తులు మండి పడుతున్నారు. నిధులు అందరికీ సమానం గా ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం తన వర్గం వారి కే మేలు చేకూర్చేలా పనులు చేపట్టడం పై సర్వత్రా నిరసన వ్యక్త మవుతోంది. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, సర్పంచ్ అనుసరిస్తున్న ఈ రాజకీయ వివక్షను అరికట్టాలని, నిలిపివేసిన రోడ్డు పనులను ఎలాంటి పక్షపాతం లేకుం హెచ్చా పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షం లో ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్తామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరిస్తున్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం...... కమనీయం

### -- కళ్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు....



కారేపల్లి,మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.సోమవారం మండల కేంద్రంలోనీ సంత గుడి ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.పచ్చటి తోరణాలు,మంగళ వాయి ద్యాలు,వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కల్యాణ క్రతువుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఉదయం వేళ నుండే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణ కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రత్యేక అలంకరణతో గుడి ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని భక్తులు అన్నారు.కళ్యాణ క్రితం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం పురవీధుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈవోకే.వేణుగోపాలచార్యులు, జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ లు అన్నారు.ఈ కళ్యాణ వేడుకలో మహిళలు,పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గరాజరాజేశ్వర దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



బెల్లంపల్లి మార్చి 02 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.

ఉదయం ప్రత్యేక పూజలు చేసారు, అనంతరం భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

ఈ సోమవారం అన్నదాతలుగా గందే స్వప్న శ్రీనివాసు, కుమారుడు శ్రీశాంత్ ఆలయంకు 30 కిలోల గంజును బహూకరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించారు.

అలాగే బెల్లంపల్లి పట్టణానికి చెందిన పెద్ది లహరి రాజేందర్, కుమార్తెలు ప్రణవి, ఆదిత్యలు కూడా 30 కిలోల గంజును అన్నదాన కార్యక్రమంకు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు మహేష్, సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## విజయ్ దేవరకొండ వివాహ విందుకు హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 2 మార్చి 2026: ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ వివాహ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

ఇద్దరు ప్రజాప్రతినిధులు ఒకేసారి వేదికపైకి చేరుకుని తమ శుభాకాంక్షలు తెలియజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు రాజకీయ, సామాజిక, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొని నూతన దంపతులకు శుభకాంక్షలు తెలిపారు. వివాహ విందు కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయబద్ధంగా

# 16 రోజు శ్రీ సుభానంద దేవి సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..!





మహాదేవపూర్, మార్చ్ 02 (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలంలోని కాళేశ్వరంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పుణ్యక్షేత్రంలో 16వ రోజు పండుగ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

మహాశివరాత్రి శివకళ్యాణ మహోత్సవానికి 16 రోజులు పూర్తైన సందర్భంగా సోమవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ఉప ప్రధాన అర్చకుడు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములచే ఉత్సవమూర్తులకు శ్రీ సుభానంద దేవి సమేత శ్రీ ముక్తేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తి పరవశంలో మునిగిపోయారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ వేడుక భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది. స్వామివారి తీర్థప్రసాదం అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఉన్నత చదువులే లక్ష్యంగా ముందుకు సాగాలి..

### విద్యార్థులు ఎలాంటి దిగులు భయం లేకుండా పరీక్షలు రాయాలి... ఏసిపి మాధవి:



విజన్ ఆంధ్ర :శంకరపట్నం: విద్యార్థిని విద్యార్థులకు తొలి మెట్టు పదవ తరగతి కామన్ పరీక్ష లేనని, ఎలాంటి దిగులు బేడియా లేకుండా ఉన్నత చదువులే లక్ష్యంగా పదవ తరగతి పరీక్షలు రాసి 10/10 పరీక్ష ఫలితాలు సాధించాలని హుజురాబాద్ ఏసిపి వి మాధవి, విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్ లో పోలీసులు మీకోసం అనే కార్యక్రమాన్ని కేశపట్నం ఎస్ ఐ కట్కూరి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ మాధవి మాట్లాడారు. విద్య దశలో తొలిమెట్టు పదవ తరగతి కామన్ పరీక్ష లేనని పదవ తరగతి కామన్ పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి బిరియా దిగులు చెందకుండా ఉన్నత చదువులే లక్ష్యంగా శ్రద్ధతో చదివి మేధస్సును పెంచుకొని పదవ తరగతి కామన్ పరీక్షలు రాసి 10/10 జిపిఎస్ సాధించి ఉన్నత చదువులకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ సిపి గౌస్ అలం పోలీసులు మీకోసం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి నేరాలు-ఘోరాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, కేశపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ గ్రామీణ మండలంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




వేములవాడ ఆర్ సి మార్చి 2 (విజన్ ఆంధ్ర) : వేములవాడ గ్రామీణ మండలం పోశెట్టిపల్లి గ్రామంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాదిగ అమరవీరుల చిత్రపటాలకు కులబంధువులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో గుండా థామస్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం సంస్థ అధినేత, పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా సాగిన సామాజిక ఉద్యమాన్ని స్మరించుకున్నారు. జాతి హక్కుల సాధన కోసం ప్రాణత్యాగం చేసిన దండోరా ఉద్యమ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణ సాధనతో సమాజానికి న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను తరతరాలకు చాటి చెప్పి, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ల్యాగల వరప్రసాద్, పూడూరి పోచయ్య, పూడూరి దేవయ్య, మ్యకాల రత్నం, మ్యకాల బాబు, పూడూరు జీవన్, గుండా మహేందర్, మల్యాల శంకర్, పి. కాసిం, ఏం. సంతోష్, ఎం. యాకోబు, జి. అజయ్, పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను విధుల నుంచి తొలగించాలి

### యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్

భీమదేవరపల్లి మార్చి 2 (విజన్ ఆంధ్ర) భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఎస్సీ బాలికల వసతి గృహంలో నిన్న రాత్రి విద్యార్థినిలు విద్యుత్తు మోటారు నీటి కోసం కరెంటు ఫీజులు పెట్టడాన్ని జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్ తీవ్రంగా ఖండించారు

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలం ఎస్సీ బాలికల వసతి గృహంలో నిన్న రాత్రి విద్యార్థినిలు నేరుగా వెళ్లి విద్యుత్ మోటారు నీటి కోసం నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ వారే స్వయంగా ఫీజులు పెట్టి నీటి సౌకర్యాన్ని వినియోగించుకోవడం రోజువారి దినచర్యగా చేస్తున్నారని అన్నారు హాస్టల్లో విద్యార్థినిల చేత పనిచేపించడం అదేవిధంగా స్వయంగా విద్యార్థినిలు వారి ప్రాణాలను లెక్కచేయకుండా వెళ్లడం దురదృష్టకరమని అన్నారు రాత్రిపూట కనీసం వాచ్మెన్ మరియు సంబంధిత ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేయవలసిన పనిని కేవలం విద్యార్థినిలు చేయడం ఏమిటని మండిపడ్డారు సంబంధిత వార్డెన్ సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా రావడం విధినిర్వహణలోపం కనబడుతుందని విద్యార్థులు ఉదయం పూట టిఫిన్ చేసే సమయంలో కూడా వార్డెన్ ఉండడం లేదని అదేవిధంగా విద్యార్థులకి ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే ఆ కడుపు కోత ఎవరికి ఉంటుందని అది అర్థం చేసుకొని వార్డెన్ విద్యార్థులు చేత పనిచేయడం దురదృష్టకరమని ఇలాంటి పనులు చేపించిన వార్డెన్ ను విధుల నుంచి తొలగించాలని అదేవిధంగా మరెప్పుడూ పునరుత్వం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు సమయపాలన పాటించకుండా మరియు విద్యార్థినిల చేత పని చేయించడం వంటి వాటికి బాధ్యులైన వార్డెన్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తామని తెలిపారు యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్

# పెద్ద చింత రేవులో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మూసివేత

గద్వాల మార్చి 2 (విజన్ ఆంధ్ర) ఈనెల 3న ఫాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు చంద్రగ్రహణం కారణంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం 3న ఉదయం 7 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 4 గంటల వరకు మూసి ఉంచుతుందని దేవాలయ చైర్మన్ సి గిరి రావు, ఈవో కవిత తెలిపారు. మంగళవారం ఉదయం ఏడు గంటల లోపు స్వామివారికి సకల కైంకర్యాలు పూజలు నిర్వహించి మూసివేస్తారని మరుసటి రోజు బుధవారం ఉదయం నాలుగు గంటలకు దేవాలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారని తెలిపారు. కావున భక్తులు ఇట్టి కార్యక్రమానికి గమనించగలరని కోరడమైనది.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..!

### పలు శాఖల అధికారులకు ఆదేశాలు..!

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..!



మహాదేవపూర్ మార్చ్ 02 (విజన్ ఆంధ్ర ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా సోమవారం రోజున ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నాగులమ్మ మహా జాతర

### ఆదివాసీ పూజారులు ,వడ్డే లతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు

### నాగులమ్మను తర తరాలుగా ప్రకృతి దేవత గా ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు

### కార్యక్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి





మంగపేట మార్చి 2 విజన్ ఆంధ్ర రిపోర్టర్ ములుగు జిల్లా మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సా పూర్ గ్రామంలో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించ నున్నారు .ప్రతి రెండేళ్ల కోసారి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి వారంలో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుంది పూజ కార్యక్రమ వివరాలను నాగులమ్మ మహా జాతర ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తెలియ జేసారు మార్చ్ 3న మండె మెలుగుట కార్యక్రమంతో జాతర ప్రారంభమై 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండొర్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు అదే సమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేపించి నాగులమ్మ ఆలయం వద్దకు తీసుకు వచ్చి ప్రతిష్టిస్తారు 5న నిండు జాతర జరుగుతుంది అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం(వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రోక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం తెల్ల వారు జామున 3 గంటల సమయంలో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది 6 న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని మార్చి 7 న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందనీ శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిష రామకృష్ణ తెలిపారు.

# దేవునిపల్లి రంగారెడ్డి గూడలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన

### దేవునిపల్లి గ్రామ సర్పంచ్ కురువ లలిత మల్లేష్



షాద్ నగర్, మార్చ్ 2 (విజన్ ఆంధ్ర) : దేవునిపల్లి గ్రామంలోని రంగారెడ్డి గూడలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి భవనానికి గ్రామ సర్పంచ్ కురువ లలిత మల్లేష్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ తో పాటు,డిప్యూటీ సర్పంచ్ చిట్టెళ్ల మల్లేష్, స్థానిక వార్డు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొని భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ…ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు కోరుకుంటున్న శాశ్వత అంగన్వాడి భవనం కల ఇప్పుడు నిజమవుతోంది. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధికి ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. డిప్యూటీ సర్పంచ్ మాట్లాడుతూ… గ్రామంలోని బాలల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, అంగన్వాడి కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. శాశ్వత భవనం నిర్మాణంతో చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు తల్లిదండ్రులకు కూడా సౌకర్యాలు కలుగుతాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి ఇది ఒక ముఖ్య మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు, మహిళలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీపాదరావు 89 జయంతి వేడుకలు..!

### ఘన నివాళులు అర్పించిన పార్టీ నాయకులు.! ప్రజా ప్రతినిధులు..!



మహాదేవపూర్ మార్చ్ 02 (విజన్ ఆంధ్ర ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల్ కేంద్రంలో కాకుండా పలు గ్రామాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి

-మహాదేవపూర్ గ్రామ పంచాయతీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా సోమవారం రోజు మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి హసీనా బానో శ్రీపాదరావు విగ్రహానికి గజమాలవేసి నివాళు లు అర్పించారు , ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీ కోట రాజబాపు ,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

-కాళేశ్వరం గ్రామ పంచాయతీ

కాళేశ్వరం గ్రామ పంచాయతీ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి శ్రీపాదరావు విగ్రహానికి గజమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ , వార్డు సభ్యులు సంతోష్, రాకేష్, మహేష్, ఇమ్రాన్, కవిత, విజయలక్ష్మి, షేక్ రహీమ్ బేగం మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

-అన్నారం గ్రామపంచాయతీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా అన్నారం గ్రామపంచాయతీ శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. తదనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అన్నారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఉప సర్పంచ్ వర్షవేని సమ్మయ్య ఒకటో వార్డు మెంబర్ సెగ్గం శేఖర్ నాలుగో వార్డ్ నెంబర్ నగునూరి మొండయ్యగారుమరియు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మరియు పంచాయతీ కార్యదర్శి సురేష్ మరియు కారోబార్ రవీందర్ మరియు పంచాయతీ సిబ్బంది పంచాయతీ పరిధిలోని ఉద్యోగులు అందరూ పాల్గొనడం జరిగింది

-పలుగుల గ్రామ పంచాయతీ

పలుగుల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 09:00 గంటలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ ప్రజాబంధువు స్వర్గీయ. శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు 89 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు సమర్పించడం జరిగినింది కావున పలుగుల గ్రామ పంచాయతీ పాలకవర్గం. గ్రామ పెద్దలు. యూత్. మహిళా సోదరిమణులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

-మద్దులపల్లి గ్రామ పంచాయతీ

మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచి ఏల్పుల సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ నాయకులు, గ్రామ పెద్దలు ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్ శ్రీకళ, కాంగ్రెస్ నాయకులు సురేందర్, శ్యాంసుందర్, బాణయ్య, సల్వాల రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు..

ముత్తారం మార్చి ,02 (విజన్ ఆంధ్ర) : ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇల్లందుల రవీందర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలయ్యారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కులవృత్తిలో భాగంగా రవీందర్ గౌడ్ తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి తాడిచెట్టు పై నుండి కింద పడి కాలు రెండు దిక్కుల విరిగినట్లు ముఖము, చాతిపై తీవ్ర గాయాల పాలయ్యారు గమనించిన స్థానికులు గాయపడిన రవీందర్ గౌడ్ ను పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ తరలించాలని సూచించగా వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించాగా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## స్వయం పరిపాలనతో నాయకత్వ లక్షణాల వికాసం

**-మండల విద్యాధికారి గజ్జల కనకరాజు**

దౌల్తాబాద్,మార్చి 2(విజన్ ఆంధ్ర): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అహ్మద్‌నగర్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయుల పాత్రను అనుభవపూర్వకంగా తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ స్వయం పరిపాలన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా అఖిఫా,మండల విద్యాధికారిగా షాకీబ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా ఇర్ఫాన్ తన్వీర్, అస్రు, థమన్, పర్శరాములు విద్యార్థులకు పాఠాలు బోధించారు.

## ఆరోగ్య రక్షణకు యాక్షన్ ప్లాన్...!

**డి ఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్..!**



మహాదేవపూర్ మార్చ్ 02 (విజన్ ఆంధ్ర ) : ఐ డి ఓ సి ,డి ఎం హెచ్ ఓ ఆఫీస్ జయశంకర్ భూపాలపల్లి : ప్రతి ఒక్కరూ ఆరోగ్య రక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ అన్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులకు, డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు, డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ మార్చి 4వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని 6 నుంచి 18 సంవత్సరాల పిల్లలందరికీ స్క్రీనింగ్ న్యూట్రిషన్, రక్తహీనత, పరిశుభ్రత, మానసిక రుగ్మతలను ,గుర్తించడం యోగ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ. దేవేందర్, ప్రోగ్రాం ఆపీసర్, ఉమాదేవి,పమోద్,సందీప్ , డాక్టర్ స్టాఫ్ మొదలగు వారు పాలుగోన్నారు .

## నేడు శిర్సనగండ్ల ఆలయం మూసివేత

చారకొండ,మార్చి 02(విజన్ ఆంధ్ర): నేడు చంద్రగ్రహణం ఉన్నందున మండలంలోని శిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మంగళవారం ఉదయం 8గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ,ఈవో స్వర్గం ఆంజేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి అభిషేకం,అర్చనలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు.మళ్లీ బుధవారం ఉదయం 6 గంటలకు ఆలయాన్ని తెరిచి శుద్ధి చేసి సంప్రోక్షణ,అభిషేకం అనంతరం భక్తులకు యధావిధిగా స్వామి వారి దర్శనం ఉంటుందని వారు తెలిపారు.

# మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి..!

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..!**



మహాదేవపూర్ మార్చ్ 02 (విజన్ ఆంధ్ర ) మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజానాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఎంతో ప్రధానమని ఆయన తెలిపారు. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం...... కమనీయం

**-- కళ్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు....**



కారేపల్లి,మార్చ్ 02 (విజన్ ఆంధ్ర) : శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.సోమవారం మండల కేంద్రంలోని సంత గుడి ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.పచ్చటి తోరణాలు,మంగళ వాయి ద్యాలు,వేద పండితుల మంత్రోచ్ఛారణలు, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కళ్యాణ క్రతువుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కళ్యాణ క్రతువులో నల్లపాటి శ్రీనివాసరావు,జయప్రద,పెండ్యాల లక్ష్మీనారాయణ, నాగమణి,జగదీష్,భావనపి.నాగేశ్వరరావు,రేవతి దేవిసురేందర్ మనియార్ ,వందన మనియార్వైభవ్ మనియార్,భగవతి మనియార్అన్నపూర్ణ మనియార్ లు పీటలపై కూర్చొని కళ్యాణ మహోత్సవాన్ని నడిపించారు.ఉదయం వేళ నుండే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణ కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రత్యేక అలంకరణతో గుడి ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని భక్తులు అన్నారు.కళ్యాణ క్రితం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం పురవీధుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈవోకే.వేణుగోపాలచార్యులు, జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ లు అన్నారు.ఈ కళ్యాణ వేడుకలో మహిళలు,పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ**

**- మహిళా సమాఖ్య భవన స్లాబ్ నిర్మాణానికి పూజలు చేసిన సర్పంచ్,ఉపసర్పంచ్**



నందిగామ:మార్చ్ 02(విజన్ ఆంధ్ర న్యూస్) : మహిళలను ఆర్థికంగా ఎదిగే దిశగా ముందుకు తీసుకెళ్లి వారిని కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని నందిగామ సర్పంచ్,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు.సోమవారం నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి,మహిళా సమాఖ్య భవన నిర్మాణం స్లాబ్ కు ఆయన స్థానిక ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ తోకలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మిస్తున్న ప్రగతి భవనాలకు రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలు చేయూతనందించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సి నర్సింలు,ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్,శివగళ్ల సురేష్, బొమ్మగల నర్సింలు,టైలర్ కృష్ణ,నాయకులు చించేటి శివకుమార్ గౌడ్,నరేందర్ రెడ్డి, రామచంద్రి,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గౌరవ డాక్టరేట్

**వీరమనేని సంపత్ రావు కు డాక్టరేట్ రావడం పట్ల హర్షం**

మల్హర్, మార్చి 02 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని శ్రీసాయి వాణి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు కు అంతర్జాతీయ తమిళ సాంస్కృతిక విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ అల్ తమిళం కల్చరల్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బాగంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వి సంతాన కుమార్, చెన్నై మాజీ సివిల్ జడ్జి డాక్టర్ కే వెంకటేశన్, నటి డాక్టర్ నిరోషా, డాక్టర్ డి ఆనంద్ రాజ్ రిటైర్డ్ సెక్రటరీ చెన్నై గార్ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తాడిచర్ల గ్రామానికి చెందిన వీరమనేని సంపత్ రావు డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల పలువురు సన్నిహితులు,వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో అబ్బురపరిచిన గెలాక్సీ షో

## -- అంతరిక్ష అనుభూతిని పొందిన విద్యార్థులు



మిర్యాలగూడ , మార్చి 2 ( విజన్ ఆంధ్ర) నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సోమవారం ఇన్ఫినిటీ ఆర్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంతరిక్ష గెలాక్సీ షోను ఏర్పాటు చేశారు. అంతరిక్షంలోని గ్రహాలు, ఉపగ్రహాలు పరిభ్రమణ విధానాన్ని ప్రత్యక్ష పద్ధతిలో చూపెట్టడంతోపాటు మానవ జీవన పరిణామ సిద్ధాంతాన్ని క్రమానుగతంగా దృశ్య రూపంలో ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతరిక్ష రహస్యాలను ఈ గెలాక్సీ షో ద్వారా విద్యార్థులు చక్కటి అనుభూతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరు రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇన్ఫినిటీ మెంబర్ కిరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యం

## - 25వ వార్డులో సన్మానం



జహీరాబాద్ మార్చి 02 (విజన్ఆంధ్ర): జహీరాబాద్ టౌన్‌లోని 25వ వార్డులో రాజకీయ సౌహార్ధతకు నిదర్శనంగా నిలిచే కార్యక్రమం జరిగింది. 25వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న జాకీర్‌ను, అదే వార్డు నుంచి బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థి ఏ. మహేష్ ముదిరాజ్ మరియు వారి బృందం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఎన్నికల అనంతరం పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. భాగారెడ్డి నగర్ కాలనీలో నివసిస్తున్న మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... తమ కాలనీలో మురికి కాలువలు మరియు రోడ్ల ఏర్పాటు చేయాలని జాకీర్‌ను కోరినట్లు తెలిపారు. 25వ వార్డు ప్రతి ప్రాంతం సమానంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. "ఎవరు గెలిచినా మన ప్రాంత అభివృద్ధే ముఖ్యం. అందరం కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం" అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మర్కుక్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మర్కుక్ మండల పరిధిలోని పాములపర్తి లో ఒక ప్రైవేట్ ఫాంహౌస్ లో ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలపరిధిలోని తిగుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల1998–1999 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాటి విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆట పాటలతోఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, మల్లేష్, మహిపాల్ రెడ్డి, రాములు, కొండల్ రెడ్డి, సంజీవరెడ్డి కనకయ్య, కొత్త శ్రీనివాస్, ఆర్ శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి మర్పంటి, కనకయ్య నర్సింలు, రాజయ్య, విజయ్, హరి శంకర్, పంచాక్షరి, దేశమంతా రెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్, కనక చంద్రం, పూసల ఆంజనేయులు, కరుణాకర్, కుమార్, రజిని, ఉమా, భాగ్యలక్ష్మి, అర్చన,కవిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన : డిఎస్పి



జహీరాబాద్ మార్చి 02 (విజన్ ఆంధ్ర) : ఝరాసంగం మండలం పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల పోస్టర్‌ను జహీరాబాద్ డిఎస్పి సైద్ నాయక్ ఆవిష్కరించారు. మార్చి 04, 06, 08 తేదీలలో జరిగే ఈ జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిఎస్పిని ఉత్సవ కమిటీ సభ్యులు మాణిక్ పాటిల్, వెంకటేశం ఘనంగా సన్మానించి, జాతరకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... ఆధునిక కాలంలో కూడా నాటక ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత ఫోన్లకు మాత్రమే పరిమితం కాకుండా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమలోని కళా ప్రతిభను వెలికితీయాలని సూచించారు. జాతర కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి : మార్చి 04 (బుధవారం): అమ్మవారికి అభిషేకం, సాయంత్రం బోనాలు, ఎల్లమ్మ నాటకం -- భాగం 1, మార్చి 06 (శుక్రవారం): నిత్య పూజలు, సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎల్లమ్మ నాటకం -- భాగం 2, మార్చి 08 (ఆదివారం): ప్రత్యేక పూజలు, ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం -- భాగం 3 (ముగింపు). గత 32 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ జాతర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నాట్యం ప్రతీక

## కళా రంగ అభివృద్ధికి భారత యువత ప్రోత్సాహకరం అందించాలి

## నాట్య భంగిమల పట్ల విద్యార్థులకు అవగాహన

## కల్పించిన మోహిని అట్టం జాతీయ కళాకారిణి,డాక్టర్ కళామండలం రచితా రవి



నడిగూడెం,మార్చి 02 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలలో ఆదివారం తెలంగాణ విద్యా మంత్రిత్వ శాఖ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో స్పిక్ మాకేయ్ సంస్థ సహకారంతో కళా రంగానికి సంబంధించిన నాట్య భంగిమల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోహిని అట్టం జాతీయ కళాకారిణి డాక్టర్ కళామండలం రచితా రవి పాల్గొన్నారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు నాట్యం ప్రతీక అని ఆమె పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు కళల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని,అభిరుచి ఉన్న వారు నాట్య రంగాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కేరళకు చెందిన సాంప్రదాయ నృత్యరూపమైన మోహినియత్తం కళారూపాన్ని ఆమె ఆహ్లాదకరంగా ప్రదర్శించి,వివిధ నాట్య భంగిమలను విద్యార్థులతో చేయించి వారికి ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఆమె ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి సునీత,చిత్రపు నీలా లోహిత్ మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిఘలో నరసన్నపేట

## సీసీ కెమెరాలు ఉచితంగా అంధజేసిన శ్రీ రామాంజనేయ రైస్ మిల్ యజమాని బాల్ నారాయణ

మర్కుక్, మార్చి 2 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలపరిధిలోని నరసన్నపేట గ్రామానిని శ్రీ రామాంజనేయ రైస్ మిల్ యజమాని బాల్ నారాయణ ఉచితంగా సీసీ కెమెరాలు అందజేశారు. సీసీ కెమెరాలు మర్కుక్ ఎస్సై దామోదర్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల నర్సయ్య ఉపసర్పంచ్ రాం రెడ్డి, వార్డ్ మెంబర్స్ మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం యాదవ్, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కట్టమైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయానికి శ్రీకారం

## - ఐకమత్యంతోనే కాలనీ అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, మార్చి 2 (విజన్ ఆంధ్ర): 125--గాజుల రామారం డివిజన్ పరిధిలోని కట్టమైసమ్మ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈ కార్యక్రమం బస్తి వాసుల ఉత్సాహం మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా కాలనీ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ చర్యలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ కార్యాలయం వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. బస్తీ వాసులంతా ఐకమత్యంతో కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ప్రతినిధులు ముందుండాలని సూచించారు. కాలనీలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రజలు సంఘం ద్వారా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సంక్షేమ సంఘం కార్యాలయం ప్రజల సమస్యలకు పరిష్కార కేంద్రంగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీట్ల మధు, అధ్యక్షుడు అంబదాసు, ఉపాధ్యక్షులు కాజా, తిమ్మయ్య, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మి, సంయుక్త కార్యదర్శి ఎండి. కలాం, కోశాధికారి మల్లారెడ్డి, కార్యదర్శి వి. శ్రీను, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, బోయిని మహేష్, తారా సింగ్, దూలప్ప, చెట్ల వెంకటేష్, నవీన్, ప్రసాద్, శివా నాయక్, శ్రావణ్, హుస్సేన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం బస్తీ వాసులు నూతన కార్యాలయ ప్రారంభాన్ని హర్షిస్తూ సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# విద్యా కమిషన్ సభ్యులు ఉపాధ్యాయులపై చేసిన ప్రకటనదురదృష్టకరం



## ఆర్ యు పి పి టి ఎస్ జిల్లా అధ్యక్షులు రుద్ర సముద్రం రాములు

నారాయణపేట, మార్చి 2 (విజన్ ఆంధ్ర)విద్యా వ్యవస్థ బలోపేతం ఉపాధ్యాయుల సంక్షేమంతోనే సాధ్యం

నేటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల వేతనాలపై ఇటీవల వస్తున్న వార్తలు విచారకరమని నారాయణపేట జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షులు రుద్ర సముద్రం రాములు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ పురోగతికి ఉపాధ్యాయులే వెన్నెముక అని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. దేశ భవిష్యత్తును తరగతి గదుల్లో తీర్చిదిద్దే గురువుల పట్ల సానుకూల దృక్పథం ఉండాలని కోరారు.

?విద్యా రంగ అభివృద్ధికి

?కేవలం వేతనాల తగ్గింపు లేదా ఆర్థిక నియంత్రణ ద్వారా కాకుండా, కింది మార్గాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయవచ్చని,ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, మౌలిక వసతుల కల్పన,

ఆధునిక ప్రయోగశాలలు మరియు కనీస వసతులను (నీటి సౌకర్యం, మరుగుదొడ్లు) యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులను బోధనేతర విధులనుండి మినహాయించి, వారు కేవలం విద్యార్థుల అభ్యసనపై మాత్రమే దృష్టి సారించేలా చూడాలని పేర్కొన్నారు.

?ఖాళీల భర్తీపాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయడం ద్వారా పని ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు.

?ఉపాధ్యాయుల గౌరవం – సమాజ బాధ్యత ఉపాధ్యాయులను ఆర్థిక కోణంలో కాకుండా, సమాజ నిర్మాతల్లా గౌరవించినప్పుడే ప్రతిభావంతులు ఈ వృత్తి వైపు ఆకర్షితులవుతారు. అలాంటిది విద్యా కమిషన్ సభ్యులు ఆకునూరి మురళి ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చే జీతాల విషయంలో అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మాటను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ఉపాధ్యాయుడికి ఇచ్చే వేతనం ఖర్చు కాదు, అది దేశ భవిష్యత్తుపై చేసే పెట్టుబడిఉపాధ్యాయులు ఆర్థికంగా, సామాజికంగా నిశ్చింతగా ఉన్నప్పుడే వారు తమ పూర్తి సామర్థ్యాన్ని విద్యార్థుల కోసం వెచ్చిస్తారని తెలిపారు. పిఆర్సి కమిషన్ నివేదిక ఆధారంగా ఇచ్చేటటువంటి జీతభత్యాలు ఎవరికీ కూడా ఊరికే ఇవ్వరు పిఆర్సి కమిషన్ అన్ని గమనించిన తర్వాతనే జీతాలు ఎంత ఇచ్చే విషయం తెలుపుతుందని విషయాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయమని డి ఎ లు,పిఆర్సి బకాయిలు ఉపాధ్యాయులకు,పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు అందనే లేదు ఎందరో ఉపాధ్యాయులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంతవరకు వాళ్లకు డబ్బులు అందలేదు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకోకుండా ఎంతో బాధ్యతతో విద్యా వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి కమిషన్ ఏర్పాటు చేస్తే విద్యా వ్యవస్థ బలవంతం చేయుటకు ఉపాధ్యాయుల వేతనం తగ్గించాలని అనడం దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి ప్రకటన చేసి ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు.



ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ మార్చి 02 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం యాపదిన్నె గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి గారి రంగారెడ్డి కి ఆపరేషన్ కొరకు 5,00,000 లక్షల రూపాయల ఎల్ఓసి కాపీని అలంపూర్ శాసనసభ్యులు విజయుడు చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బజార్ హత్నూర్ తహసిల్దార్ కార్యాలయములో జయంతి కార్యక్రమం



బజార్హత్నూర్,మార్చి 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గల స్థానిక తాసిల్దార్ కార్యాలయం యందు దివంగత మాజీ శాసన సభ అధ్యక్షుడు దుద్దిల శ్రీపాద రావు జయంతి నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ కె శ్యాంసుందర్, నాయబ్ తహసిల్దార్ పవర్ హిరాలాల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఏ ఆర్ మహేందర్, రాథోడ్ నూర్ సింగ్ మండల సర్వేయర్ బాపూరావు జూనియర్ సహాయకురాలు కె స్రవంతి మరియు గ్రామ పలనాధికారులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో ఘనంగా కామ దహనం

ముధోల్, మార్చ్ 2:విజన్ ఆంధ్ర :మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి గ్రామస్తులు కామ దహనం చేశారు. మండల కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో అధికారికంగా ప్రభుత్వము ఆధ్వర్యంలో కాముని దహనం చేశారు. అదేవిధంగా ఆయా కాలనీలో ప్రజలు కాముని దహనం చేశారు. గ్రామాల్లో సైతం గ్రామస్తులు ఆధ్వర్యంలో కాముని దహన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. హటరీలి పండుగకు ఒక రోజు ముందు రాత్రి కాముని దహనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు , ఆర్ ఐ నారాయణ పటేల్, మున్నూరు కాపు తాలూకా అధ్యక్షులు రోళ్ళ రమేష్,విడిసి అధ్యక్షులు విట్టల్,కోశాధికారి వెంకటేష్, నాయకులు సోమేష్, మాణిక్ దాస్ తో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# పెంట్లవెల్లి ఆసుపత్రి ముందు నిరసనతో ధర్నా చేపట్టిన ఆశలు

- లెప్రసీ సర్వే చేసిన డబ్బులను వెంటనే ఇవ్వాలి
- ఆషా డే మీటింగ్ ను తిరస్కరించిన పెంట్లవెల్లి ఆశాలు
- పెంట్లవెల్లి పీహెచ్సీ సెంటర్లో కొందరి అధికారుల నిర్లక్ష్యం
- లెప్రసీ సర్వే చేసిన ఆశా వర్కర్ల కష్టానికి కన్నీళ్లేనా
- ఆశా వర్కర్లకు ఒకసారి ప్రభుత్వం నుండి మంజూరైన లెప్రసీ చెక్కును డ్రా చేయడంలో పెంట్లవెల్లి పీహెచ్సీ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు
- మంజూరైన చెక్కు డ్రా చేయకపోవడంతో చెక్కు తిరిగి ప్రభుత్వానికి వెళ్ళిపోయింది అంటున్న ఆశలు!!
- లెప్రసీ సర్వే డబ్బులను వెంటనే ఇవ్వాలని అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన ఆశాలు!!

కొల్లాపూర్ మార్చి 2 : (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల గ్రామాల్లో గత కొన్ని నెలల కింద కుష్టి రోగులకు సంబంధించిన సర్వేను ఆశలతో మూడుసార్లు జరిపించారు.అందులో ఆశా వర్కర్లు ఒకసారి చేసిన లెప్రసీ సర్వే డబ్బులను రాష్ట్రవ్యాప్తంగా సర్వేలో పాల్గొన్న ఆశా వర్కర్లకు మండల పీహెచ్సీ సెంటర్లోని కొందరు అధికారులకి ఆశల అకౌంట్లో వెయ్యాలని చెక్ రూపంలో మంజూరు చేసింది. ఆ చెక్కును సకాలంలో డ్రా చేసి మండల ఆశా వర్కర్ల అకౌంటులలో డబ్బులను వేయాల్సిన కొందరు అధికారుల నిర్లక్ష్యానికి



చెక్కు తిరిగి ప్రభుత్వానికి వెళ్ళిపోయిందని పెంట్లవెల్లి ఆశలు అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు చేస్తున్నారు. అలా నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న పీహెచ్సీ సెంటర్ పరిధిలో 89 మంది ఆశలు లెప్రసీ సర్వేను మూడుసార్లు చేసి అధికారులకు రోగులకు సంబంధించిన నివేదికను ఇచ్చారు. అయితే ప్రభుత్వం నుండి ఒకసారి చేసిన సర్వేకు 89 మంది ఆశాలకు ఒక్కొక్కరికి 1050 రూపాయల చొప్పున దాదాపు 90 వేల పైచిలుకు డబ్బుల చెక్కు మంజూరై పెంట్లవెల్లి పీహెచ్ సెంటర్ కు వచ్చింది. ఆ చెక్కును సకాలంలో డ్రా చేసి ఆన్లైన్ యూ డి సి పద్ధతి ద్వారా లెప్రసీ సర్వే చేసిన ఆశాలకు వాళ్ల బ్యాంకు అకౌంట్లో ఒక్కొక్కరికి 1050 చొప్పున వెయ్యాలి, కానీ పెంట్లవెల్లి పీహెచ్సీ సెంటర్లో ఉన్న కొందరు అధికారుల నిర్లక్ష్యమా?? లోపమా?? తెలియదు కానీ , మంజూరైన లెప్రసీ సర్వే చెక్కు ను డ్రా చేయడం లో సమయం లేట్ చేశారు అని ఆశ వర్కర్లు అన్నారు. పెంట్లవెల్లి పీహెచ్సీ సెంటర్లో సోమవారం నిర్వహించే ఆశా డే మీటింగ్ ను మండల ఆశాలు తిరస్కరించి, ఆసుపత్రి ముందు లెప్రసీ సర్వే చేసిన డబ్బులను వెంటనే ఇవ్వాలని నిరసనతో ధర్నాకు ఆశాలు దిగారు .

మంజూరైన చెక్కును సకాలంలో డ్రా చేయకపోవడంతోనే ఆ చెక్కు తిరిగి ప్రభుత్వానికి వెళ్లిపోయిందని, ఇందులో ప్రభుత్వం తప్పేమీ లేదని పెంట్లవెల్లి కొందరు అధికారుల నిర్లక్ష్యమే కారణమని వాళ్లు అన్నారు.

ఇక లేప్రోసి సర్వే డబ్బులను ఇవ్వాలని పలుమార్లు ఆశా వర్కర్లు పెంట్లవెల్లి పీహెచ్సీ కి చెందిన ఆశ నోడల్ పర్సన్ ను సూపర్వైజర్లు సాయి రెడ్డి, వెంకటమ్మ సిహెచ్ఓ సంపూర్ణమ్మ యుడిసి గణేష్ ల ను పలుమార్లు తమకు మంజూరైన డబ్బులను ఇవ్వాలని వాళ్ల ను అడిగామని అన్నారు. దానికి అధికారులు తిరిగి వెళ్ళిపోయిన చెక్కును తెప్పించి ఇస్తాం అని, రేపు ఇస్తం మాపిస్తం అంటూ కాలయాపన చేస్తూ ఏదో ఒక సాకులను మాకు చెబుతున్నారని ఆశ వర్కర్లన్నారు. తక్షణమే సర్వే డబ్బులను ఆశ వర్కర్లకు ఇచ్చేవరకు ఆశాడే మీటింగ్లో పాల్గొనమని ఆశా వర్కర్ యూనియన్ సభ్యురాలు తెలిపారు. దానికి అధికారులు జిల్లా పై అధికారులతో మాట్లాడి మంజూరైన చెక్కును మళ్ళీ తిరిగి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని , ఒకవేళ రాణి పక్షంలో తమ సొంత డబ్బును ఆశా వర్కర్లకు అందిస్తామని ఆశా వర్కర్ నోడల్ సిబ్బంది, యు డి సి అధికారులు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ మన ఇంటి బిడ్డే - ఆడే గజేందర్

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన బండారి అనూష సతీష్ ని ఘన సన్మానం

బజార్ హత్నూర్,మార్చి 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని దేగం గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన బండారి అనూష సతీష్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ... "ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ మన ఇంటి బిడ్డే, మన నియోజకవర్గ బిడ్డే. ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయికి చేరుకున్న బండారి అనూష సతీష్ ఆదిలాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఆశిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది" అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, మోర్కండి సర్పంచ్ తొడసం నాందేవ్, చందునాయక్ తండా సర్పంచ్ రజాక్, కళ్ళెం విఠల్,పోరెడ్డి నారాయణ,నరేష్,దేవన్న, శివుడు, సయ్యద్ సల్మాన్, సూర్యవంశీ పండురంగ్,కిషన్ తదితరులు ఉన్నారు

# రబింద్రలో ముందస్తుగా హోలీ సంబరాలు

ముధోల్:02మార్చ్. విజన్ ఆంధ్ర. మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర పాఠశాలలో సోమవారం ముందస్తుగా హోలీ పండుగాను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థు లు సహజ సిద్ధమైన వివిధ రకాల రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క రంగులతో ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటు ఆనం దాన్ని వ్యక్తం చేసుకుంటు హోలీ పండుగ సంబరాలను నిర్వహించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ హోలీ పండుగ ఆనందానికి ఎంతో ప్రతీక పండుగ అని, ప్రతి ఒక్కరు సంతో షంగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో రంగురంగులతో కళకళలాడింది. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ రాజేందర్, ప్లే స్కూల్ ఇంచార్జ్ హేమలత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

కొల్లాపూర్ మార్చి 2 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిధిలోని గోపాలపురం ప్రాథమిక ఉన్నంత పాఠశాలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, స్వయం పరిపాలన దినోత్సవం రోజు మా పాఠశాలకు మేము ఉపాధ్యాయులుగా రావడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేకల శాలయ్య. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి ,ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్య ద్వారానే బీసీలను శక్తివంతులను చేయవచ్చు అని భావించింది కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

విజన్ ఆంధ్ర, హైదరాబాద్ : విద్య ద్వారానే బీసీలను శక్తివంతం చేయాలని ఉక్కు సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు, శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పథకాలు బిసి వర్గాల పిల్లలకు జీవితంలో ఎవరితోనైనా పోటీపడే అవకాశాలు కల్పిస్తున్నాయని, కులం ఎవరి కలలకు అడ్డు రాకూడదని ఈ ప్రభుత్వ అభిమతం అని వెయ్యి సంవత్సరాల చీకటిని ఒక దీపం పార దోలి వేయగలదు అని సత్యాన్ని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. తెలంగాణ మట్టిలో శతాబ్దాలు అణగారిన వర్గాలపై మాటనే నమ్మి బతుకుతున్నాయని అన్నారు. ఆ దీపం పేరే విద్య అని, కానీ ఆ వెలుగును అందుకోవడం ఎంత కఠినమో మన సామాజిక చరిత్ర చెబుతుందని, కులం పేరుతో అణచికవేత, వివక్ష, పేదరికం, ఇవన్నీ తరతరాలుగా బలహీన వర్గాల జీవితాలలో చెప్పలేనంతగా గాయాలు మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు, వీటన్నిటికీ విరుగుడు మార్గమే ఎడ్యుకేషన్ ఈస్ ది ఓన్లీ లిబరేషన్ అని ప్రజా పాలన ప్రభుత్వం నమ్మింది, వివక్షులు ఒక సమాజంలో కొందరు ఆకాశాన్ని అందుకునే అవకాశాలతో జీవిస్తూ ఉంటే, మరికొందరు కులం అనే కటకటాల్లో చిక్కుకొని వెనుకబాటు గోడలు మధ్య జీవితాన్ని గడిపేస్తున్నారని, శతాబ్దాలుగా బీసీలకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసేందుకు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిసి బిడ్డల కోసం ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు బిసి వర్గాల పిల్లలు జీవితంలో ఎవరితోనైనా సమానంగా పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు, కులం ఎవరి కలలకు అడ్డు రాకూడదు అని మా ప్రభుత్వ అభిమతం అని పిల్లలకు కూడా ప్రతిభను ప్రదర్శించేందుకు సరియైన వేదికలు కల్పించడం కాంగ్రెస్ తన బాధ్యతగా భావిస్తుందని అన్నారు, కుటుంబాల పేదరికం సామాజిక వెనక బాటు పిల్లల భవిష్యత్తును నిర్ణయించే పరిస్థితి ఉండకూడదని అభిప్రాయపడ్డారు, తెలంగాణలో బీసీలు శ్రమజీవులు ఉత్పత్తిదారులు సేవలను అలాంటి వర్గాలు అణగారిపోవడం సమాజానికే నష్టం కాబట్టి బీసీ వర్గాల గౌరవాన్ని హక్కులను అవకాశాలను కాపాడడం కేవలం పరిపాలనా నిర్ణయం కాదని అది సామాజిక న్యాయం అని, విద్య ద్వారా బీసీలను శక్తివంతులుగా చేయడం కులానికి అణచి వేతను వ్యవస్థనుండి తొలగించడం ప్రతి బీసీ కుటుంబంలో కనీసం ఒక ఉన్నత విద్యావంతుని తయారు చేయడం ఉద్యోగాలు, వ్యాపారాలు, నైపుణ్య అభివృద్ధి ద్వారా ఆర్థిక స్థిరత్వం కల్పించడం బీసీ పిల్లలు దేశాన్ని నడిపే స్థాయికి చేరేలా చేయడం సమానత్వం కోసం పోరాటం ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలని బీసీల వెలుగుల భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందుతు న్నాయని, ప్రతి పేదవాడి ఇంట్లో చదువు వెలిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని, చదువుకోలేని అజ్ఞానం పెద్ద శత్రువు అని ఈ అజ్ఞానాన్ని మట్టు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు

# సరస్వతి శిశు మందిరాల్లోనే గుణాత్మకతమైన విద్య

బైంసా :మార్చ్ 02:విజన్ ఆంధ్ర : సరస్వతి శిశు మందిరాల్లోనే గుణాత్మకతమైన విద్య అందించడం జరుగుతుందని శ్రీ సరస్వతి శిశు మందిర్ నిర్మల్ జిల్లా విద్యాపీఠం ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, డాక్టర్ నాగేష్ అన్నారు. సోమవారం

బైంసా మండలం లోని కామోల్ గ్రామములో శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. శిశుమందిర్ పాఠశాల అంటే సంస్కారం పుట్టినిల్లు,అని అన్నారు. ఇది భారతీయ విలువల ఆలయం, ఇది రేపటి నాయకులను తీర్చిదిద్దే మహాశిల్పశాల! సరస్వతి దేవి ఆశీస్సులతో నడిచే ఈ శిశు మందిర్‌లో మన బాధ్యత ఎంతో పవిత్రమైనది. ప్రతి బిడ్డ మన చేతుల్లో ఉన్న ఒక వజ్రం. దానిని మెరుగుపరచడం మన ధర్మం!అని

మనం కేవలం మార్కులు కాదు, మానవత్వాన్ని నిర్మించాలి.

మనం కేవలం సబ్యులమే కాదుకాదు, దేశభవిష్యత్తు నిర్మాతలం!

ఈ కాలంలో పిల్లలు ఒత్తిడితో జీవిస్తున్నారు. మనం వారికి ధైర్యం ఇవ్వాలి. ఆత్మవిశ్వాసం ఇవ్వాలి. సంస్కారం ఇవ్వాలి.

మన లక్ష్యాలు స్పష్టంగా ఉండాలి: ప్రతి విద్యార్థి విజయం సాధించాలి బలహీన విద్యార్థి వెనుకబడకూడదు ప్రతిభావంతుడు ఆకాశాన్ని తాకాలి గురువు నిరంతరం అభివృద్ధి చెందాలి. కానీ ముఖ్యంగా -- మన సేవాభావం పెరగాలి!మనలో ఒక గొప్ప

"విద్యతో పాటు విలువలు, జ్ఞానంతో పాటు దేశభక్తి!"



మన చేతుల్లో ఉన్న ఈ పవిత్ర బాధ్యతను సంకల్పబలంతో ముందుకు తీసుకెల్లాలని ఉద్బోధించారు.డాక్టర్ నాగేశ్ మాట్లాడుతు ముఖ్యంగా ఉపాద్యాయులు భావి భారత భవిష్యత్తు నిర్మాతలు అని కొని యాడారు.. ఈ కార్యక్రమం లో గ్రామసర్ంచ్ చిన్నయ్యగారు పాటశాల అద్యక్షులు నర్సారెడ్డి సమితి అద్యక్షులు దత్తారెడ్డి, కార్యదర్శి విఠల్, కే నర్సారెడ్డి, పాఠశాల ప్రదానాచార్యులు ప్రభంధ కారిణి సబ్యులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థి ఆత్మహత్యకు గల కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి

బద్వేలు, మార్చి 2(విజన్ ఆంధ్ర)ప్రొద్దుటూరు పట్టణంలోని నడింపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు పదవ తరగతి చదువుతున్న నరసింహులు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం ఉదయం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భద్రతను బాధ్యత వహించాల్సిన దుస్థితి చూస్తే అధికారులు విద్యార్థుల పట్ల ఎంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నరో అని అనుమానం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థి ఉంటున్న వసతి గృహం ఆవరణంలోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటూ ఉంటే అక్కడ ఉన్న వార్డెన్, సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఇందులో వార్డెన్ నిర్లక్ష్య వైఖరి ఉందని అన్నారు. దశలవారీగా ఆత్మహత్యలు జరుగుతున్న జిల్లా అధికారులు ఎలాంటి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం.అని వాపోయారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుండగా అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థులు మరణిస్తున్నారన్నారని, తల్లిదండ్రులకు తీరని అన్యాయం చేస్తున్నారని వెంటనే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని సమగ్రవిచారణ చేపట్టి కారకులైన వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# కోళ్ల ఫారం దుర్వాసన నుండి కాపాడండి

## -తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం



అందోల్ /మెదక్ మార్చ్ 02(విజన్ ఆంధ్ర ): కోళ్ల ఫారం నుండి వస్తున్న దుర్వాసన నుండి పలు గ్రామాలను కాపాడాలని రేగోడ్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా రేగోడు మండలం టి.లింగంపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన కోళ్ల ఫారం దుర్వాసన నుండి గ్రామాల ప్రజలకు అనారోగ్యాన్ని గురి కాకుండా చూడాలని దళిత పోరాటాల సమితి జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పౌల్ట్రీ ఫామ్ నుండి వస్తున్న దుర్వాసనతో లింగంపల్లి తో పాటు తాటి పల్లి, దోసపల్లి,గజవాడ గ్రామస్తులకు చాలా ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని గత కొన్ని రోజులుగా కోళ్ల ఫారం యాజమానికి,వివిధ స్థాయిలో ఉన్న అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు దుర్వాసనకు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. రోడ్డుపై వెళ్లే ప్రజలకు ముక్కులు మూసుకొని వెళ్తున్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి దుర్వాసన నుండి గ్రామ ప్రజలను కాపాడాలని రేగోడు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి పై వార్డు సభ్యులకు శిక్షణ

ముధోల్:02మార్చ్. విజన్ ఆంధ్ర: గ్రామాలు అభివృద్ధికి పట్టుకొమ్మలు వార్డు సభ్యులేనని ఎంపీవో చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కారేగాం రైతు వేదికలో రెండో బ్యాచ్ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు ఎడ్ బిడ్, కారేగాం, బోరిగాం, చింతకుంట, వడ్తల్, బ్రహ్మన్ గావ్,గన్నోర, రువ్వి, విట్టోలి తాండ గ్రామపంచాయతీలో వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులను ఉంటుందన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ప్రకా రం వార్డు సభ్యుల అధికారాలు, గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన విధుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వార్డు సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మల్యాల లో కోతుల బెడదకు చెక్ సొంత ఖర్చుతో బోనును చేయించిన సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్



ఒమల్యాల. మార్చి 02( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల కేంద్రంలో గత కొంతకాలంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతుల బెడద నుండి శాశ్వత విముక్తి కల్పించేందుకు మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్ కీలక అడుగు వేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, కోతులను పట్టుకోవడానికి ఆమె తన సొంత ఖర్చులతో భారీ ఇనుప బోనును తయారు చేయించారు. సోమవారం ఈ బోనును గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈఓ. కి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో కోతుల వల్ల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ బోను ద్వారా గ్రామంలోని కోతులను బంధించి, అనంతరం వాటిని సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలిపెట్టనున్నట్లు వివరించారు. గ్రామంలో నిరంతరంగా ఈ ప్రక్రియ కొనసాగిస్తే కోతుల సంఖ్య తగ్గి, ప్రజలకు ప్రశాంతత లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను గుర్తించి సొంత నిధులతో బోనును ఏర్పాటు చేసిన సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ గర్వించదగ్గ విజయం

## ఖేలో ఇండియా ఆర్చరీలో సముద్రాల అఖిల్ కి స్వర్ణం

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 2,(విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ జిల్లాకు చెందిన వర్ధమాన ఆర్చర్ సముద్రాల అఖిల్ జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటారు. పుదుచ్చేరి వేదికగా ఫిబ్రవరి 27 నుండి మార్చి 1 వరకు జరిగిన ఖేలో ఇండియా సీనియర్ సౌత్ జోన్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2026 లో అఖిల్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

రెండోసారి ఛాంపియన్‌గా అఖిల్

ఈ విజయం అఖిల్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. 2024లో ఇప్పటికే ఈ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న అఖిల్, ఇప్పుడు 2026లో కూడా స్వర్ణం సాధించి రెండోసారి టైటిల్‌ను నిలబెట్టుకోవడం విశేషం. దక్షిణ భారతదేశంలోని ఉద్దండులైన ఆర్చర్లను వెనక్కి నెట్టి ఆయన సాధించిన ఈ ఫ్యాబులస్ విక్టరీ"పై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తుంది

అఖిల్ సాధించిన ఈ ఘన విజయం పట్ల మహబూబాబాద్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డా.ఓలేటి జ్యోతి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సముద్రాల అఖిల్ సాధించిన ఈ విజయం మన జిల్లాకే గర్వకారణం. వరుసగా రెండోసారి జాతీయ స్థాయి సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించడం సామాన్యమైన విషయం కాదు. అఖిల్ పట్టుదల, కఠోర శ్రమకు ఈ పతకమే నిదర్శనం. భవిష్యత్తులో ఆయన మరిన్ని అంతర్జాతీయ పథకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను," అని జ్యోతి పేర్కొన్నారు.

అఖిల్ సాధించిన ఈ గెలుపు జిల్లాలోని తోటి క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తోందని ఈ సందర్భంగా అధికారి పేర్కొన్నారు.




## నేటికీ రైతులకు అందని

# రైతు భరోసా

## -బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, మార్చి 2 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులు నేటికి అందకపోవడంతో రైతాంగం తీవ్ర ఆవేదనతో ఉన్నారని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పెట్టుబడికి ముందుగా అందించాల్సినటువంటి రైతు భరోసా నిధులు పంట కోత దశకు వచ్చిన కూడా ప్రభుత్వం నేటికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేయకపోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతులతో చెలగాటం ఆడుతుంది పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందించే సాయం అందకపోవడంతో రైతులు.అప్పులు చేస్తున్న సందర్భం తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తోంది రైతులను చిన్నచూపుగా చూస్తున్నటువంటి ఈ ప్రభుత్వానికి రైతులు త్వరలోనే మంచి గుణపాఠం చెప్తారని అన్నారు ఒకవైపు రైతు భరోసా నిధులు అందకపోవడం మరోవైపు పంటకు కావాల్సిన ఎరువులు అందించక పోవడంతో రైతాంగం ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత గా ఉంది కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఇచ్చేటువంటి రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, సతీష్, రవీందర్, సావిత్రి, నిర్మల తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 2 (విజన్ ఆంధ్ర) : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు, ఫ్లయింగ్, సెట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర వివరాలను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్‌కు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా ఇతర అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా సంబంధిత తపాలా కార్యాలయంకు పంపించాలన్నారు. అనంతరం పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వర్, పరీక్ష కేంద్రం ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేసిన సర్పంచ్ మురళి



వెంకటాపురం (నూగూరు) మార్చి 02 (విజన్ ఆంధ్ర ) ములుగు జిల్లా, వెంకటాపురం మండల పరిధిలోని సూరవీడు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు 1,కేంద్రం 4 కేంద్రాలను సోమవారం అకస్మికంగా తనిఖీ చేసిన సూరవీడుసర్పంచ్ ఇర్పమురళి తనిఖిలో భాగంగా హాజర్ రిజిస్టర్, మెనూ రికార్డు, స్టాక్ రికార్డులతోపాటు సంబంధిత రికార్డులను పరిశీలించారు.. అనంతరం బాలింతలకు గుడ్లు, బాలామృతం, తోపాటు పిల్లలకు యూనిఫామ్ దుస్తులను పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్మురళికృష్ణ, సెక్రెటరీ గురునాథ్, అంగన్వాడీ టీచర్స్ పుష్ప, ప్రభావతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



ముత్తారం,మర్చి 02(విజన్ ఆంధ్ర)సోమవారం ముత్తారం మండలంలోని కేశనపల్లిలో స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలవేసి స్మరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని,న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని,నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బి. శివకుమార్, సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లోకారి (కే)లో ఘనంగా హోలీ కామాదానం పండుగ వేడుకలు

గాదిగూడ,మార్చి 02(విజన్ ఆంధ్ర):మండలం లోకారి కే గ్రామంలో హోలీ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అలాగే గ్రామ పెద్దల సమక్షంలో ఇంటింటికీ వెళ్లి కుడుకలు, చక్కర బిల్లలు సేకరించి, గ్రామంలో కుటుంబాల లెక్క నిర్ధారించారు. వెదురు బొంగులు, మోదుగ పూలు, నైవేద్యం సమర్పించి గ్రామ పొలిమేరలో కాముడి దహనం చేశారు. ఆదివాసుల ఆచారం అనవాయితీగా డోలు,డప్పు చప్పుళ్లతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను సమర్పించారు. గ్రామ పటేల్ మెస్రం భీంరావు, మెస్రం జాగేరావ్ దేవారి, అవాల్దర్ తొడసం సోము, కారోబారి మండాడీ దౌలత్ రావ్, కొడప కాశీరం,ఉద్దే రాజు, సిడం రాము,పార్చాకి కాశీరం, మాజీ సర్పంచ్ మెస్రం దేవురావ్, ఆత్రం ఇంద్రబాన్,మెస్రం గంగు, మండాడీ బాపూరావ్,మాజీ ఎంపీటీసీ సిడం నాగోరావ్,వెడ్మ జ్యోతిరామ్,సిడం అంబురావ్, ఆత్రం సంతోష్, పార్చాకి కిరణ్, కొట్నాక్ సీతరం, కోవా మహేష్, కొమరం భీం యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కృతజ్ఞత సభకు తరలివెల్లిన ఉద్యమకారులు

### హామీలు అమలు చేస్తామన్న ప్రకటన పట్ల కృతజ్ఞతలు

### అమరవీరుల స్థూపం వద్ద నివాళులు




మల్హర్, మార్చి 02 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు ఇస్తామని ఆరు గ్యారంటీల్లో పొందుపరచి వాటి అమలుకు ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రకటన చేయడం పట్ల (టియూఎఫ్) తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతగా కరీంనగర్ ఫిలీం భవన్ లో ఆదివారం నిర్వహించిన కృతజ్ఞత సభకు మండల ఉద్యమ కారులు తరలి వెళ్తు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ వేసి ఉద్యమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. హామీ ఇచ్చి అమలుకు సిద్ధ పడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రకటన చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,వివేక్ వెంకటస్వామి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మల్హర్ రావు మండల అధ్యక్షులు బూడిద సతీష్, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, ఆకుల సదానందం, దేవి భూమయ్య, కోంద్ర సారయ్య, జునగరి పద్మ. యాదండ్ల చిన్న గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాను : కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్



చేవెళ్ల,మార్చి 02 (విజన్ ఆంధ్ర): ప్రజలకు ఇబ్బంది కలిగే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో నెలకొన్న మౌలిక సమస్యలను తెలుసుకునేందుకు ఆయన మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఎం. ప్రశాంత్ కుమార్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడం, తాగునీటి కొరత వంటి సమస్యలను వార్డు ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచేందుకు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నీటి ఇబ్బందులు ఉన్న చోట కొత్త బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు పాత బోర్లకు ఫ్లెషింగ్ నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని ఈ సందర్భంగా సూచించారు. ఏ సమస్య ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులను కోరారు. ఈ పర్యటనలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ వార్డు సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు మరువలేనివి

### ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

### ఘనంగా శ్రీపాద రావు 89 వ జయంతి





మల్హర్, మార్చి 02 విజన్ ఆంధ్ర : రాష్ట్ర రాజకీయాల్లో, మంథని నియోజకవర్గంలో శ్రీపాద రావు అందించిన సేవలు మరువలేనివి అని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీపాద రావు 89 వ జయంతి సందర్భంగా మండలంలోని అడువాలపల్లి, గాదంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, మెటీరియల్, పెన్నులు, ప్లేట్లు పంపిణీ చేసి స్వర్గీయ శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి శ్రీపాద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొయ్యూరు లో ఉన్న శ్రీపాద విగ్రహం వద్ద శ్రీపాద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నాయకులు శ్రీపాద రావు అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, సర్పంచ్లు కొండ రాజమ్మ, బండారి నర్సింగం, మాజీ సర్పంచ్ రాజు నాయక్, సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుభంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.


ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY







## ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం, మార్చి 3 - 2026







### ప్రగతి ప్రణాళిక ..

# అమలుకు సిద్ధం ..!

6 నుంచి 99 రోజుల డ్రైవ్
విజయవంతానికి ఎమ్మెల్యేలు సంసిద్ధం
ఇప్పటికే.. ఎవరికి వారికి సొంత టీంలు
- నిబద్ధత గల అధికారులకు ప్రాధాన్యం
అవసరమైతే తమ ప్రాభవాన్ని వినియోగించి బదిలీలు
రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖలపై దృష్టి
ఉమ్మడి వరంగల్ ప్రజాపాలన ప్రణాళికకు సర్వం సిద్ధం

2లో

### అంకిత భావంతో ..

# ప్రజా సేవ చేసిన మహనీయుడు దుద్దిళ్ల..

- వరంగల్ కలెక్టర్ సత్యశారద - కలెక్టరేట్‌లో ఘనంగా శ్రీపాదరావు జయంతి



3లో

### దళితులకు ఇందిరమ్మ ఇళ్లు...

# మంజూరు చేయాలి..

మౌలిక వసతులు కల్పించాలని డీబీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా, కలెక్టర్‌కు వినతి



2లో

# ప్రగతి ప్రణాళిక అమలుకు సిద్ధం

6 నుంచి 99 రోజుల డ్రైవ్
విజయవంతానికి ఎమ్మెల్యేలు సంసిద్ధం
ఇప్పటికే.. ఎవరికి వారికి సొంత టీంలు
- నిబద్ధత గల అధికారులకు ప్రాధాన్యం
అవసరమైతే తమ ప్రాభవాన్ని వినియోగించి బదిలీలు
రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖలపై దృష్టి
ఉమ్మడి వరంగల్ ప్రజాపాలన ప్రణాళికకు సర్వం సిద్ధం

**వరంగల్ మార్చి02(విజన్ ఆంధ్ర) :**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'ప్రజాపాలన ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను విజయవంతం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇప్పటికే సిద్ధమయ్యారు. 99 రోజుల డ్రైవ్ ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు, అంటే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వరకు కొనసాగుతుంది. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల అభివృద్దే లక్ష్యంగా వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచం ద్రునాయక్, ములుగు ఎమ్మెల్యే, మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు. అడుగులు వేస్తున్నారు. తద్వారా తమ నియోజకవర్గా లపై మరింత పట్టు సాధించేందుకు ప్రణాళికాబ ద్ధంగా వ్యవహరిస్తున్నారు. పదవీకాలం రెండు ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో, మిగిలిన రెండున్నర ఏళ్ల సమయాన్ని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు, కొత్తగా మరికొన్ని పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## - ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వంద రోజుల ఎజెండాను అమలు చేయడంలో భాగంగా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని మండల, గ్రామ స్థాయి పర్యటనలను ముమ్మరం చేశారు. కేవలం అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అన్న అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహిస్తున్నారు. ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా



దస్త్రాల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తూ, పాలనలో వేగం పెంచేందుకు కృషి చేస్తున్నారు. రాబోయే వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నగర పరిధిలోని నాలుగు నియోజకవర్గాల్లో భారీ ఎత్తున నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నారు. నియోజకవర్గాల్లో తమ దైన ముద్ర వేయాలనే తపనతో ఎమ్మెల్యేలందరూ క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

**-ఏయే పనులంటే..**

99 రోజుల డ్రైవ్ ను నియోజక వర్గాల వారీగా ఎమ్మెల్యేలు పర్యవేక్షించనున్నారు. డ్రైవ్ ద్వారా ప్రజా లకు ఇంటి నిర్మాణానికి సులభంగా అనుమతులు అందుతాయి. నల్లా కనెక్షన్లు, కరెంటు మీటర్ల సత్వరం అందేలా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకున్న ఫైళ్ల పరిష్కారం కోసం యంత్రాంగం పనిచేస్తుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్యం పనులు జరుగుతాయి. పలుచోట్ల పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించి, ప్రభుత్వ పాఠశాల లను ప్రైవేటుకు దీటుగా వాటిని తీర్చిదిద్దుతారు. మహాలక్ష్మి, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూ నిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా సాంకేతికత వినియోగి స్తారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రారంభిస్తున్న ఈ డ్రైవ్ అదే నెల 12తో ముగుస్తుంది.

## - ఎవరికి వారికి సొంత టీంలు

ప్రజాప్రతినిధులు తాము లక్ష్యాలను చేరుకునేందుకు నిబద్ధత కలిగిన అధికారుల అవసరం ఉందని గుర్తించి, తమ నియోజకవర్గాల్లో సొంత టీంలను ఏర్పాటు చేసుకునే పనిలో పడ్డారు. పనిచేయని లేదా మందకొడిగా వ్యవహరించే అధికారుల స్థానంలో చురుకైన వారిని తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, పోలీస్, వైద్యారోగ్యశాఖల వంటి కీలక విభాగాల్లో తమకు అనుకూలంగా ఉండి, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించే అధికారులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో అదే నియోజకవర్గంలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న అధికారులను గుర్తించి, వారిని బదిలీలపై తిరిగి రప్పించుకుంటున్నారు. అధికార పార్టీ ప్రతినిధులు కావడంతో ఉన్నతాధికారుల నుంచి కూడా వీరికి పూర్తి సహకారం అందుతోంది. ఈ విధంగా తమకు నమ్మకమైన, సమర్థవంతమైన అధికారుల బృందంతో కలిసి వచ్చే రెండున్నర ఏళ్లలో నియోజకవర్గ రూపురేఖలను మార్చివేయ డమే కాకుండా, రాబోయే ఎన్నికల నాటికి తిరుగు లేని పట్టు సాధించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు వ్యూహరచన చేస్తున్నారు.

# పందులను ఎత్తుకెళ్లిన దొంగలు

**సంగెం మార్చి 2 విజన్ ఆంధ్ర :** తాళం వేసిన ఇల్లు టార్గెట్ గా చేసుకుని గుల్ల చేసే దొంగలను చూశాం.. ద్విచక్ర వాహనాన్ని బయట పెడితే ఎత్తుకెళ్లే దొంగలను చూశాం.. అవకాశం వస్తే దేన్ని వదలకుండా బంగారం, డబ్బు, వస్తువులు అందిన కాడికి దోచుకెళ్లే దొంగలను ఇప్పటివరకు మనం చూశాం .. అయితే మండల కేంద్రానికి చెందిన రాయపురం కొమురయ్య 55 తండ్రి మల్లయ్య వృత్తి ఎరుకల పందులను మేపుతుంటాడు. గత 15 సంవత్సరాల నుండి పందులను పెంచి జీవనం సాగిస్తున్నాడు. అతనికి 30 పందులు ఉండగా గత నెల 28 ఫిబ్రవరి న సాయంత్రం పందులను మేపి ఇంటి దగ్గర ఉన్న పందుల షెడ్డులో పందులను తోలి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళగా అతని అన్న కొడుకు రాయపురం అనిల్ తండ్రి మల్లయ్య చుట్టానికి ఇంటికి రాగా రాత్రి సమయంలో ఇంట్లోనే పడుకున్నారు. ఎప్పట్లాగే పందుల దొడ్డికి వెళ్లిన కొమురయ్య ఆదివారం ఉదయం 5 గంటలకు పందులకు మేతవేద్దామని పందుల షెడ్డు దగ్గరికి వెళ్లి చూడగా షెడ్డుకు ఉన్న గేటు తాళం బ్లేడుతో కోసి ఉండగా షెడ్డులోకి వెళ్లి చూడగా షెడ్డులో ఉన్న 25 పందులు కనిపించలేదు. దాంతో షాక్ అయినా కొమురయ్య చుట్టూ పక్కన వారిని పిలిచి విషయం తెలిపాడు. చుట్టూ ప్రక్కల ఎక్కడ వెతికిన పందుల ఆచూకీ కనిపించలేదు. తను పెంచుకుంటున్న 25 పందులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని వాటి విలువ సుమారు లక్ష ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..

**పర్వతగిరి, మార్చి 2 ( విజన్ ఆంధ్ర ):** మండల కేంద్రాల్లోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు తమకు నిరంతరం బోధించే ఉపాధ్యాయులకు ప్రతిబింబాలుగా తయారై వివిధ విషయాలను బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని .. విద్యార్థులు వివిధ పాత్రలను సమర్థంగా నిర్వర్తించాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎండి ఉజ్మా, ఆర్జెడిగా బిహారిక, డీఈవోగా ప్రభాస్ డిప్యూటీ డి ఈ ఓ గా ఏం రక్షిత లు చక్కగా వ్యవరించారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా చాలా కఠినమైనదని బాధ్యత కూడుకున్నదని ఈరోజు ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన ఉజుమా తన అనుభవాన్ని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దళితులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి

-మౌళిక వసతులు కల్పించాలని
డిబిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా
కలెక్టర్ కు వినతి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్




**హనుమకొండ/వరంగల్ మార్చి02(విజన్ ఆంధ్ర) :** వరంగల్ మహానగర పాలక సంస్థ 11వ డివిజన్ పరిధిలోని భద్రకాళి అమ్మవారి ఆలయం ప్రధాన గేటుకు సమీపంలో ఉన్న చెరబండరాజు నగర వాసులు గత యాభై సంవత్సరంల నుండి సుమారు 40 కుటుంబాలు చిన్న,చిన్న గుడారాలు నిర్మించుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన నేటికి దళిత కుటుంబాల జీవన స్థితి గతులు మారదం లేదని, దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి, ఇంటి నెంబర్లను కేటాయించాలని,మౌలిక వసతులైన త్రాగునీరు, సి సి రోడ్లు,డ్రైనేజీ,విధి దీపాలు ఏర్పాటు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు.సోమవారం నాడు డిబిఎఫ్ ఆద్వర్యంలో నగరంలోని చెరబండరాజు నగర్ కాలనీ దళిత కుటుంబాలతో కాలనీ సమస్యలపై బాధిత కుటుంబాలతో వినతిపత్రం అందజేసి,బాధిత కుటుంబాలతో కార్యాలయం ముందు సమస్యలను పరిష్కరించాలని నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ దళితుల జీవించే హక్కును హరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, మరియు భద్రకాళి దేవాదాయ శాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని, దేశానికి రాజ్యాంగం అందించి 75ఏళ్ళు గడుస్తున్న,దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సారాలు దాటిన నేటికి దళితులు జీవన స్థితి మెరుగు పడటం లేదని,హక్కుల కోసం నినదించక తప్పడం లేదని,దళిత కుటుంబాలను వెళ్ళగొట్టాలని చూస్తే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్,కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి,డిఎచ్ పిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్,ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, నాయకులు మల్లేషం, నవీన్, రమేష్,నర్సింగ్,నాగేందర్ చెరబండరాజు నగర్ కాలనీ వాసులు గన్నరాపు రాజు,జన్ను ప్రవీణ్,రాడపాక రేణుక, బస్కులా కుమారసామి,పెండల రమ్య, ఎర్ర ఎవజాలిన్, కొమురయ్య,రాజు, కుమార్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో ప్రజా సేవ

### వరంగల్ కలెక్టర్ సత్యశారద
### కలెక్టరేట్‌లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి





**వరంగల్ మార్చి 2 ( విజన్ ఆంధ్ర ) :** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేశ్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు ఉమారాణి, సుమ వివిధ శాఖల అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించిన ప్రజానాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యువత ఆయన ఆలోచనలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.దుద్దిళ్ల శ్రీపాదరావు మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. మంథని ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు:ఎంపీ రవిచంద్ర



**వరంగల్ మార్చి 2 ( విజన్ ఆంధ్ర ) :** రంగుల పండుగ హోళీ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వసంత కాలంలో హిందువులు జరుపుకునే ఈ పండుగ అనాది కాలం నుంచి ఆచారంగా వస్తున్నదని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కాముని దహనం చేసిన తెల్లారి చిన్నా పెద్ద కులాలకు అతీతంగా ఆనందంతో గెంతులేస్తూ ఈ పండుగను జరుపుకుంటారని, మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగులతో ఆకర్షణీయంగా ముగ్గులేస్తారని ఎంపీ రవిచంద్ర వివరించారు.రసాయనాలతో (కెమికల్స్) కూడిన రంగుల జోలికి పోకుండా సహజసిద్ధమైన వాటినే ఉపయోగించాలని, ఈత రాని వాళ్లు చెరువులు,కుంటలు, స్విమ్మింగ్ పూల్స్ కు దూరంగా,గొడవలు పెట్టుకోకుండా ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు యువతకు హితవు పలికారు.ఈ రంగుల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,ఇతర రాష్ట్రాలు,పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వార్డు మెంబర్లకు అవగాహన శిక్షణ తరగతులు ప్రారంభం

**పర్వతగిరి, ఫిబ్రవరి 2 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, తెలంగాణ ఐ ఆర్ డి హైదరాబాద్ వారి సౌజన్యం తో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు గ్రామపంచాయతీ చట్టం, పాలనపై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా మొదటి విడతగా పర్వతగిరి మండలంలోని 11 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ తరగతులు ఎంపీవో శేషు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించినారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న వార్డు సభ్యులందరూ గ్రామపంచాయతీ చట్టంపై అవగాహన కలిగి ఉండి గ్రామ ప్రజలకు సుపరిపాలన అందించాలని అలాగే , గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ,గ్రామములో అన్ని ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేస్తూ మన మండలం లోని గ్రామాలను ముందంజలో ఉంచేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అందరు సమిష్టిగా కృషి చేయాలని తెలుపనైనది ఈ కార్యక్రమంలో టీ ఓ టీ లు గా పంచాయతీ కార్యదర్శులు అశోక్,దయాకర్, నాగేశ్వర్ రావు, రమేష్, లు, 11 గ్రామ పంచాయతీ ల వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.



## వెన్ను కుమార్ మృతి పట్ల సంతాపం తెలిపిన పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్

**పర్వతగిరి, మార్చి 2 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన అభ్యుదయ పార్టీ వ్యవస్థాపకులు, పర్వతగిరి మండల కేంద్రంలో గాంధీ విగ్రహ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన వెన్ను కుమార్ మృతి చెందిన విషయం తెలుసు కుని పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్ వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి, ప్రగాఢ సంతాపం తెలియజేసి, కుటుంబ సభ్యులను ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రాంచందర్, వార్డు సభ్యులు చిరుకొండ సులోచన వెంకన్న మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం, కోడిగుడ్లు, పాలు పంపిణీ



**పర్వతగిరి, మార్చి 2 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండల కేంద్రం గోలిగని తండ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ జాటోత్ సుమిత్ర ఆహ్వానం మేరకు తహసీల్దార్ టీ. వెంకటస్వామి, సర్పంచ్ చీదురు శంకర్ బాలింతలకు, పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు, పాలు పంపిణీచెసి నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టీ.వెంకటస్వామి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పాలు, కోడిగుడ్లు, బాలమృతంతో పాటు అనేక రకాల పోషక ఆహారాలు ప్రభుత్వం పంపిని చెస్తుంధని లబ్ధిదారులు వినియో గించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్య దర్శి రఘు, అంగన్వాడి టీచర్ పిల్లలు బాలింతలు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా వై.వి. గణేష్ విధుల్లో చేరిక

**వరంగల్ జిల్లా మార్చి 2,(విజన్ ఆంధ్ర):** జిల్లాలో ఇటీవల జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో వై.వి. గణేష్ హనుమకొండ జిల్లా నుంచి వరంగల్ జిల్లాకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా బదిలీపై సోమవారం విధుల్లో చేరారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆ మొక్కను స్వీకరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల పనితీరును సమగ్రంగా సమీక్షిస్తూ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.



# పార్టీ బలోపేతానికి శిక్షణ తరగతులు కీలకం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్

**పర్వతగిరి మార్చి 2 ( విజన్ ఆంధ్ర ):** భారతీయ జనతా పార్టీశిక్షణ తరగతుల నిర్వహణకు సన్నాహక సమావేశం సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో జరిగింది. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలో త్వరలో నిర్వహించనున్న శిక్షణ తరగతులపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా బన్న ప్రభాకర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి శిక్షణ తరగతులు కీలకమని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పై స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరు మార్చి 10వ తేదీన పర్వతగిరి మండలంలో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా నాయకులు, కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై ఈ శిక్షణ తరగతుల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి విస్తృత సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మండల నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మండల నాయకులు కుడికాల శ్రీధర్, బత్తిని దేవేందర్, గొల్లపల్లి సంతోష్ కుమార్, జలంధర్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రీకృత టెండర్ల విధానం అమలు చేయడ మంటే చేనేతల పొట్ట కొట్టడమే

### టెండర్ విధానాన్ని రద్దుచేసి టెస్కో ద్వారానే వస్త్ర ఉత్పత్తులను ప్రభుత్వ సంస్థలకు అందించాలి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు

**వరంగల్ మార్చి 2 ( విజన్ ఆంధ్ర ):** రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలకు అందించే వస్త్ర ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ల విధానం ద్వారా అమలు చేయాలని నిర్ణయించడం చేనేతల పొట్టగొట్టడమేనని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడుతాటిపాములవెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు ఇప్పటికే సరైన పనులు లేక దుర్భరంగాజీవిస్తుంటే టెండర్ విధానం అమలయితే వారి పరిస్థితి పెనం మీది నుండి పొయ్యిలో పడ్డట్టుగా ఉంటుందన్నారు. గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా విద్యాసంస్థలు వివిధ ప్రభుత్వ శాఖలకు తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (టెస్కో) ద్వారా అందించే విధానాన్ని రద్దుచేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు జరుగుతున్న కుట్రలను నిశితంగా విమర్శించారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నెన్నో వాగ్దానాలు చేసిన పాలకులు వాటన్నిటినీ తుంగలో తొక్కి చేనేత రంగాన్ని దెబ్బతీసే విధానాలను అనుసరించడం దుర్మార్గమన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు నల్లగొండ తదితర జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో గత అనేక సంవత్సరాలుగా వేలాది మంది చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాల ద్వారా టెస్కోకు కావలసిన వస్త్రాలు బెడ్ షీట్స్ కార్పెట్లు మొదలైనవి తయారుచేసి అందిస్తున్నదన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో మార్చి 11, 2024న జీవో ఇచ్చిన ప్రభుత్వం దాన్ని అమలు జరపకుండా పక్కనపెట్టి ఇతర ప్రైవేటు సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీసి, వారి నోట్లో మట్టి కొట్టే విధానాన్ని మానుకొని బెడ్ షీట్స్, కార్పెట్స్ ఇతర బెడ్డింగ్ మెటీరియల్ కోసం టెస్కోకు ఆర్డర్లు ఇవ్వాలని, చేనేత కార్మికుల ఉపాధిని పరిరక్షించడంతో పాటువారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే చేనేతల పోరాటాలు చవి చూడవలసి వస్తుందని వెంకట్రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# యువ నాయకుడు జడ సతీష్ మృతికి సంతాపం తెలిపిన పలువురు నాయకులు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన రావు పద్మ , ఎనుగుల రాకేష్ రెడ్డి


**వర్ధన్నపేట, మార్చి 2 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన జడ సతీష్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి తెలిపిన పలు పార్టీల నాయకులు ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న మహిళా మోర్చా అధ్యక్షురాలు రావు పద్మ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్ రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం కట్ర్యాల గ్రామంలోని ఆయన నివాసానికి చేరుకుని సతీష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి,పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ సతీష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న వయసులోనే సతీష్ మరణించడం అత్యంత బాధాకరమని, ఇది ఆయన కుటుంబానికే కాక స్థానిక రాజకీయ శ్రేణులకు కూడా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పుత్రశోకంలో ఉన్న తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. సతీష్ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని,యేఅ వసరమున్నా. సంప్రదించాలని భరోసా ఇచ్చారు. సతీష్ అంత్యక్రియల్లో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు యువత,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వీధి విక్రయదారుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 2,(విజన్ ఆంధ్ర):** సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ తో కలిసి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ప్రధాన మంత్రి స్వనిధి పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి సాగిస్తున్న వీధి విక్రయదారులకు ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.10,000, రెండవ విడతగా రూ.20,000, మూడవ విడతగా రూ.50,000 రుణాలు మంజూరు నేపథ్యంలో మున్సిపాలిటీ వారీగా రుణాల పంపిణీ, తిరిగి చెల్లింపుల పురోగతి, కొత్త అర్హుల గుర్తింపు, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం



తదితర అంశాలపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.వీధి విక్రయదారుల ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం మరింత ఉపయోగకరంగా మారేలా అన్ని మున్సిపాలిటీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా లీడ్ బ్యాంకు ప్రతినిధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచం

## ప్రతీ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఏసీపీ వెంకటేష్

**సంగెం మార్చి 2 విజన్ ఆంధ్ర :** గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచంలా పనిచేస్తాయని మామునూరు ఏసిపి వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ సదిరం చంద్రమౌళి ఆధ్వర్యంలో దాతల సహకారంతో 16 సీసీ కెమెరాలను ఏసిపి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ నూతనంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు చేసిన కృషి అభినందనీయమన్నారు. గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు రక్షణ కవచంల పనిచేస్తాయని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రధాన కుడలు, ఈదుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఉండడం వల్ల నేరస్తుల్లో భయం పెరిగి ప్రజలు భద్రత పట్ల భరోసా ఉంటుందన్నారు. యువత, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించేలా చూడాలని, హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడంపై అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులను కోరారు. ప్రజల మధ్య సత్సంబంధాలు ఉండాలని, గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్న లేదా ఏదైనా అనుమానస్పద చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం పర్వతగిరి సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించడంలో సీసీ కెమెరాలు



ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఎస్సై వంశీకృష్ణ ప్రమాదాలు జరగకుండా ఏర్పాటుచేసిన పెట్రోలింగ్ కారును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రేడియం ఇమేజ్ కలిగిన పోలీస్ కార్ కాపాడుతుందని తెలిపారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోనూ, శాంతి భద్రత పరిరక్షణలోనూ సిసి కెమెరాలు పాత్ర ఎనలేనిదని అన్నారు. ప్రజల భద్రతలు సిసి కెమెరాలు పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. పబ్లిక్, ప్రైవేట్, స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునని అన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సీసీ కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజీలు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి ఆయా కేసులను ఛేదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకలపై అయోమయం

## చంద్రగ్రహణం రోజు పండుగ

## 4వ తేదీ పండుగ జరుపుకోవాలని పండితుల సూచన

## కానీ, ప్రభుత్వ సెలవు మాత్రం 3న

## ఎవరిష్టం వారిదన్న ధోరణిలో వేడుకలు జరుపుకొనే అవకాశం




**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి02(విజన్ ఆంధ్ర) :** తెలుగు క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏటా ఫాల్గుణ పూర్ణిమ నాడు హోలీ పండుగ జరుపుకొంటాం. అయితే.. ఈసారి ఆరోజు చంద్రగ్రహణం ప్రభావం పడింది. దీంతో ప్రజల్లో అయోమయం నెలకొంది. గ్రహణం కారణంగా ఏర్పడే సూతక కాలం దృష్ట్యా, పండుగ జరుపుకునే తేదీల విషయంలో పండితులు స్పష్టమైన సూచనలిస్తు న్నారు. ద్రిక్ పంచాంగం ప్రకారం, కాముడి దహనం సోమవారం సాయంత్రం 6.22 గంటల నుంచి రాత్రి 8.50 గంటల మధ్య నిర్వ హించుకోవాలని సూచిస్తున్నారు. సోమవారం సాయంత్రం 5.55 గంటలకే పౌర్ణమి తిథి ప్రారంభం కానుండటంతో గ్రహణ ప్రభావం తక్కువగా ఉండే ఆ రోజే దహన కార్యక్రమం పూర్తి చేయడం శాస్త్ర సమ్మతమని స్పష్టం చేస్తున్నారు. పౌర్ణమి తిథి మార్చి 3వ తేదీ సాయంత్రం 5.07 గంటల వరకు ఉన్నప్పటికీ, ఆ రోజు గ్రహణ దోషం ఉండటం వల్ల ఎలాంటి రంగుల వేడుకలు జరుపుకోకూడదని పండితులు హెచ్చరిస్తున్నారు. చంద్రుడు మనకు కనిపించే ప్రత్యక్ష దైవం అని, గ్రహణ సమయంలో చంద్రుడు వేదనకు గురవుతాడు కాబట్టి, ఆ సమయాన్ని కేవలం దైవారాధనకే కేటాయించాలని ఆధ్యాత్మిక వేత్తలు సూచిస్తు న్నారు. శాస్త్ర విరుద్ధంగా గ్రహణం ఉన్న రోజున రంగులు చల్లుకోవడం శుభప్రదం కాదని, అందుకే హోలీ ఉత్సవాలను 4న జరుపుకోవడమే ఉత్తమమని వారు తెలుపుతున్నారు. అయితే, ఈ పండుగ తేదీలపై క్లారిటీ వచ్చినప్పటికీ, ప్రభుత్వ సెలవుల విషయంలో మాత్రం సందిగ్ధత కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు ఇప్పటికే మంగళవారమే సెలవని ప్రకటించాయి. ముందుగా నిర్ణయించిన సెలవు దినాల్లో మార్పు ఉండదని అధికారులు చెబుతుండటంతో, ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం కొందరు మంగళవారమే వేడుకలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

# రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అయ్యుబ్....

**వరంగల్ టౌన్ మార్చ్ 2 (విజన్ ఆంధ్ర):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరం ను ఫిబ్రవరి 21 నుండి మార్చి 2 వరకు వికారాబాద్ లోని హరిత వ్యాలీలో ఏర్పాటు చేయడం జరిగినది ముగింపు కార్యక్రమానికి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్యశ్రీ రాహుల్ గాంధీ రావడం జరిగింది . వారిని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, కుటుంబ సమేతంగా కలిసినారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ డిసిసి అధ్యక్ష పదవి అనేది ఒక బాధ్యతాయుతమైన పదవిని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండుకుంటూ అనునిత్యం ప్రజలకై ప్రజా సంక్షేమానికై ప్రజా సమస్యలు తీర్చడంలో ముందు ఉంటూ. అభివృద్ధికి దోహదపడాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలని రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలను




పాటు పడే వారిని అనునిత్యం ఖండించాలని. గాంధీ మార్గంలో నడుచుకుంటూ ప్రజలకు మేలు చేసే విధంగా అధ్యక్షులు ఉండాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని వారితో ప్రేమగా మేలగాలని . మహిళలను గౌరవించుకుంటూ వారి అభివృద్ధికి పాటుపడాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,




ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్ మరియు విశ్వనాథన్, సచిన్ సావంత్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిలు పలక్ వర్మ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.